ప్రజా పిలుపు

దినపత్రిక

RNI NO:TGTEL/26/A5230

SANGAREDDY సంపుటి (Volume) :02 సంచిక (Issue) :55 ఎడిటర్ :కె విజయ్ కుమార్ పేజీలు : 08, వెల. 2రూ/ ఆదివారం- 08- నవంబర్ - 2026

ఇరాన్‌తో ట్రంప్ మరో యుద్ధానికి సిద్ధమా?

అమెరికా రాజకీయాల్లో పెరుగుతున్న ఒత్తిడి!



ఇరాన్‌తో యుద్ధం పట్ల అమెరికా ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత కూడా ఆయనపై ఒత్తిడి పెంచుతోంది.

ఇరాన్‌కు చెందిన క్షిపణి రక్షణ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నట్లు అమెరికా వెల్లడించింది.

ఢిల్లి: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారు? ఒకవైపు యుద్ధాన్ని ముగించేందుకు చర్చలు జరుగుతున్నాయని చెబుతూనే.. మరోవైపు ఇరాన్‌పై మరిన్ని దాడులు తప్పవంటూ హెచ్చరిస్తున్నారు. మిగతా..2లో

ఫిన్‌టెక్, డిజిటల్ బ్యాంకింగ్ రంగాల్లో గ్లోబల్ పెట్టుబడులకు ప్రోత్సాహం




హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఫిన్‌టెక్, గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు.

ఇండస్ట్రీయల్ అండ్ టెక్నాలజీ ఎకోసిస్టమ్ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు.

హైదరాబాద్, నవంబరు 7 : హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఫిన్‌టెక్, గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు (ఏశ్రీఖఅస్త్రుఖఅ వీఅఅఱర్‌వతీ శాతీఅఎస్త్రుఖతీ ధీఎఐ) వ్యాఖ్యానించారు. ఇండస్ట్రీయల్ అండ్ టెక్నాలజీ ఎకోసిస్టమ్ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. మిగతా..2లో

కొడంగల్ టెండర్లలో

పొంగులేటి కంపెనీకి లబ్ధి



- కొడంగల్ ఎత్తిపోతలలో భారీ అవకతవకలు జరిగాయన్న కేటీఆర్
- రూ.1450 కోట్ల నుంచి రూ.6825 కోట్లకు ప్రాజెక్టు వ్యయాన్ని పెంచారని విమర్శ
- ఇది క్రోనీ క్యాపిటలిజం, పగటి దోపిడీ అంటూ తీవ్ర విమర్శ

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. కొడంగల్–నారాయణపేట–మక్తల్

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో

పేదల కుటుంబాల్లో దీపావళి వెలుగులు

- దశాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న పేదల సొంతింటి కలను తమ ప్రభుత్వంలో సాకారం చేస్తున్నామని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల కుటుంబాల్లో దీపావళి వెలుగులు నింపామని పేర్కొన్నారు.



సిద్దిపేట జిల్లా, నవంబరు 7 : దశాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న పేదల సొంతింటి కలను తమ ప్రభుత్వంలో సాకారం చేస్తున్నామని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ (ఏశ్రీఖఅస్త్రుఖఅ వీఅఅఱర్‌వతీ ఖాశీఅఱ్ఱుఎ ఖాతీుఎస్త్రుఖన్ముతీ) వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల కుటుంబాల్లో దీపావళి వెలుగులు నింపామని పేర్కొన్నారు. ఈరోజు (శనివారం) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని 12వ వార్డులో 'మన ఇందిరమ్మ ఇళ్లల్లో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల యజమాని పొన్నం కోమల, సమ్మయ్య ముదిరాజ్ కుటుంబానికి బట్టలు పెట్టి, స్వీట్లు తినిపించి, మంత్రి పొన్నం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దీపావళి సందర్భంగా లబ్ధిదారుడి ఇంట్లో క్రాకర్స్, బాణాసంచా కాల్చి పండుగను చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మిగతా..2లో

డిండికి నీళ్లు తీసుకురావడం సాధ్యం కాదు




- ఏదుల నుంచి డిండికి నీళ్లు తీసుకురావడం అసాధ్యమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు.
- గోదావరి నీళ్లను తీసుకువస్తేనే నల్లగొండ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని అభిప్రాయపడ్డారు.

నల్లగొండ: ఏదుల నుంచి డిండికి నీళ్లు తీసుకురావడం అసాధ్యమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు.

బీజేపీ మన ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా డ్యామేజ్ చేసింది'

సోనియా గాంధీ విమర్శలు

- గత 12 ఏళ్ల బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య సంస్థలు బలహీనపడ్డాయని సోనియా గాంధీ ఆరోపించారు.
- వ్యవస్థలను పునరుద్ధరించడానికి రాజకీయ పార్టీలు కృషి చేయాలని సోనియా అన్నారు.



ఢిల్లి : దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలు, రాజ్యాంగ సంస్థలు గత 12 ఏళ్లలో తీవ్రంగా దెబ్బతిన్నాయని కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ ఆరోపించారు. అధికార బీజేపీ ప్రభుత్వ పాలనపై విమర్శలు గుప్పించారు. దేశ మౌలిక స్వరూపానికి, ప్రజాస్వామ్యానికి జరిగిన నష్టాన్ని ప్రజలు క్రమంగా గుర్తిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో ప్రజాస్వామ్య వ్యవస్థలను పునరుద్ధరించడానికి రాజకీయ పార్టీలు సమష్టిగా కృషి చేయాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. మీ ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. గత పన్నెండేళ్లలో దేశ మౌలిక స్వరూపం, ప్రజాస్వామ్యం, సంస్థలకు తీవ్ర నష్టం జరిగిందని సోనియా గాంధీ అన్నారు. ఈ పరిణామాలను ప్రజలు ఇప్పుడు అర్థం చేసుకోవడం ప్రారంభించారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని, సుపరిపాలనను తిరిగి తీసుకురాగల సామర్థ్యం భారత ఓటర్లకు ఉందని తనకు విశ్వాసం ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలో నుంచి వెళ్లిపోయిన మిగతా..2లో

17 ఏళ్ల నిరీక్షణకు తెర.. కూకట్‌పల్లి


ఫ్లాట్లపై సుప్రీం కీలక ఆదేశాలు

- కూకట్‌పల్లి ఫ్లాట్లపై 17 ఏళ్లుగా కొనసాగుతున్న వివాదం
- 101 మందికి నవంబర్ 23లోగా రిజిస్ట్రేషన్ చేయాలని సుప్రీం ఆదేశం
- కొనుగోలుదారులకు అత్యున్నత న్యాయస్థానంలో భారీ ఊరట
- 14 శాతం వడ్డీ వసూలుపై హైకోర్టుదే తుది నిర్ణయమని స్పష్టీకరణ

ఆకాశమే హద్దుగా.. 13,629 అడుగుల ఎత్తులో

భారత వాయుసేన ప్రపంచ రికార్డు


- లడఖ్‌లో భారత వాయుసేన చారిత్రక ఘనత
- 13,629 అడుగుల ఎత్తులో ఐఎల్-76ఎండీ ల్యాండింగ్
- న్యోమా ఎయిర్‌ఫీల్డ్‌లో విజయవంతంగా దిగిన విమానం
- ఈ తరహా విమానానికి ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ల్యాండింగ్
- ఎల్ఏసీకి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఎయిర్‌ఫీల్డ్
- తక్కువ గాలి సాంద్రతలో ల్యాండింగ్ చేయడం సవాలు



ఢిల్లి : లడఖ్‌లో భారత వాయుసేన అరుదైన ఘనత సాధించింది. అత్యంత ఎత్తైన ప్రాంతాల్లో భారీ విమానాలను నడిపే సామర్థ్యాన్ని చాటుతూ.. ఐఎల్-76ఎండీ రవాణా విమానాన్ని 13,629 అడుగుల ఎత్తులో విజయవంతంగా ల్యాండ్ చేసింది. తూర్పు లడఖ్‌లోని న్యోమా ఎయిర్‌ఫీల్డ్‌లో ఈ చారిత్రక ల్యాండింగ్ జరిగింది. ప్రపంచంలో ఈ తరహా విమానానికి ఇదే అత్యంత ఎత్తులో జరిగిన ల్యాండింగ్ అని భారత వాయుసేన ప్రకటించింది. ఈ ఘనతకు సంబంధించిన ఫొటోలు, వీడియోను వాయుసేన సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. విమానం సామర్థ్యంతోపాటు సిబ్బంది నైపుణ్యం, కచ్చితత్వం, మిగతా..2లో

దీపావళి వేళ

ప్రధాని మోదీ కీలక సందేశం..



- దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు.

ఢిల్లి: దీపాల పండుగ దేశమంతటా వెలుగులు నింపుతోందని, చీకటిపై వెలుగు సాధించే విజయానికి దీపావళి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. దేశ ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. ప్రతి ఒక్కరిలాగే తాను కూడా దీపావళిని ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటానని తెలిపారు. అయితే, ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న సైనికులతో కలిసి దీపావళి జరుపుకోనున్నట్లు వెల్లడించారు. దేశ రక్షణ కోసం కుటుంబాలకు దూరంగా ఉంటూ విధులు నిర్వర్తిస్తున్న సైనికులను కలవడం తనకు ప్రత్యేకమైన అనుభూతి అని చెప్పారు.

విశాఖ వేదికగా గ్లోబల్ సమ్మిట్..

ప్రపంచ పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం

- నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో 'సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్'
- 59 దేశాల నుంచి 1250 మందికి పైగా ప్రతినిధుల భాగస్వామ్యం
- ఏపీలో పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సమీక్ష
- వాణిజ్యం, గ్రీన్ ఎనర్జీ సహా ఆరు కీలక రంగాలపై ప్రధానంగా చర్చలు
- పారిశ్రామిక భాగస్వామ్యాల కోసం 400 బీటుబీ సమావేశాలు



అమరావతి : విశాఖపట్నం నగరం మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సదస్సుకు వేదిక కానుంది. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆధ్వర్యంలో 31వ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో జరగనుంది. 'నావిగేటింగ్ న్యూ వరల్డ్ ఆర్డర్: ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్' అనే థీమ్‌తో నిర్వహించే ఈ సదస్సులో 59 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొననున్నారు. ప్రపంచ దేశాల ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామిక దిగ్గజాలు, సాంకేతిక నిపుణులను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సు ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు సీఐఐ ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో మిగతా..2లో

ఎమ్మెల్సీపై డెకాయిటీ కేసులా?

చంద్రబాబు సర్కారుపై జగన్ ఫైర్



- ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్టును ఖండించిన జగన్
- బ్యాలెట్ బాక్సుల తరలింపును ప్రశ్నించినందుకు అరెస్టు చేశారని ఆరోపణ
- టీడీపీ పాలన ఎమర్జెన్సీని తలపిస్తోందని విమర్శ

అమరావతి: వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్టును ఆ పార్టీ అధినేత జగన్ తీవ్రంగా ఖండించారు. ఎన్నికల అక్రమాలను ప్రశ్నిస్తూ శాంతియుతంగా నిరసన తెలిపిన వారిపై తప్పుడు కేసులు బనాయించి, నిర్బంధించడం దుర్మార్గమని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమర్జెన్సీని తలపించే పాలన నడుస్తోందని, ఇది అత్యంత హేయమని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా విమర్శించారు. గురువారం పరిషత్ ఎన్నికల పోలింగ్ ముగిశాక, గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెం నుంచి మిగతా..2లో

మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్సీపై డెకాయిటీ కేసులా?

చంద్రబాబు సర్కారుపై జగన్ ఫైర్

నాగార్జున యూనివర్సిటీలోని స్ట్రాంగ్‌రూమ్‌కు వెళ్లాల్సిన బ్యాలెట్ బాక్సులను మధ్యలో నల్లపాడు వద్ద ఎందుకు దించారని జగన్ ప్రశ్నించారు. ఈ అక్రమాన్ని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై లాఠీఛార్జ్ చేయడం దారుణమన్నారు. తప్పు చేసి, బ్యాలెట్ బాక్సులు మార్చే ప్రయత్నం చేస్తూ, మళ్లీ తమ వారిపైనే అక్రమ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకంగా ఒక ఎమ్మెల్సీపై డెకాయిటీ, దొంగతనం కేసులు పెట్టడం కంటే దుర్మార్గం ఏముంటుందని నిలదీశారు. ఈ సందర్భంగా చంద్రబాబును ఉద్దేశించి, "ఈ స్థానిక ఎన్నికల్లో నామినేషన్ల నుంచి బ్యాలెట్ బాక్సుల వరకు అన్నింటినీ రిగ్గింగ్ చేస్తున్నారు. ఈ రకంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే, ప్రశ్నించిన వారిని అరెస్టు చేసి జైలుకు పంపుతారా? అధికార, పోలీసు బలంతో అక్రమాలు దాచిపెట్టలేరు. మీ అప్రజాస్వామిక పద్ధతులను దేశమంతా చూస్తోంది. ప్రజలు మీకు తగిన బుద్ధి చెబుతారు" అని జగన్ తన ట్వీట్‌లో హెచ్చరించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో

పేదల కుటుంబాల్లో దీపావళి వెలుగులు

మొదటి దశలో పూర్తయిన 2,500కు పైగా ఇందిరమ్మ ఇళ్లల్లో దీపావళి సంబరాలు జరుపుతున్నామని మంత్రి పొన్నం తెలిపారు. ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. రెండో దశలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను వారం పది రోజుల్లో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించే ప్రక్రియను పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు. పదేళ్ల నిరీక్షణ తర్వాత సొంతింటి కల నెరవేరడం లబ్ధిదారుల కుటుంబాలకు ఎంతో సంతోషకరమైన విషయమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

కొడంగల్ టెండర్లలో పొంగులేటి కంపెనీకి లబ్ధి

ఎత్తిపోతల పథకం టెండర్లలో భారీ అవకతవకలు జరిగాయని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన కంపెనీకి అనుచిత లబ్ధి చేకూర్చారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం 2014లో సుమారు రూ.1,450 కోట్లుగా ఉండగా, దానిని ఇప్పుడు రూ.6,825 కోట్లకు పెంచారని కేటీఆర్ విమర్శించారు. రైతులకు ఇంకా చుక్క నీరు అందకముందే, అంచనా వ్యయాన్ని దాదాపు ఐదు రెట్లు పెంచి రాష్ట్ర సంపదను దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. టెండర్ల ప్రక్రియలో మంత్రి పొంగులేటి కంపెనీ ప్రధాన పోటీదారుగా ఉందని, మిగతా కంపెనీలన్నీ నామమాత్రపు పోటీదారులేనని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంపై కేటీఆర్ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "క్రోనీ క్యాపిటలిజం, పగటి దోపిడీ అనే పదాలు కూడా ఈ దోపిడీ ముందు చాలా చిన్నవి అయిపోతున్నాయి. రాహుల్ గాంధీ గారూ.. ఈ దోపిడీని వర్ణించడానికి దయచేసి ఏదైనా కొత్త పదాన్ని వెతకడంలో నాకు సహాయం చేయండి" అని అన్నారు. ప్రజల అవసరాలను పక్కనపెట్టి, ప్రాజెక్టుల పేరుతో అంచనాలు పెంచి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు. టెండర్ల ప్రక్రియలో పారదర్శకత లేకుండా, తమకు అనుకూలమైన కంపెనీలకే పనులు కట్టబెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు.

ఆకాశమే హద్దుగా.. 13,629 అడుగుల

ఎత్తులో భారత వాయుసేన ప్రపంచ రికార్డు

వృత్తి నైపుణ్యానికి ఈ విజయం నిదర్శనమని పేర్కొంది. దేశ వ్యూహాత్మక రవాణా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే కీలక ముందడుగుగా అభివర్ణించింది. చైనా సరిహద్దులోని వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ)కి సమీపంలో న్యోమా ఎయిర్‌ఫీల్డ్ ఉంది. సరిహద్దుకు సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో సైనికపరంగా దీనికి ఎంతో ప్రాధాన్యం ఉంది. ఇక్కడి ఎత్తైన ప్రాంతాల్లో గాలి సాంద్రత తక్కువగా ఉంటుంది. దీంతో విమానాలకు ఇంజిన్ పనితీరు, గాల్లోకి లేచే సామర్థ్యం తగ్గుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో భారీ రవాణా విమానాన్ని సురక్షితంగా దించడం సవాలుతో కూడుకున్న పని. రష్యా మూలాలున్న ఐఎల్-76ఎండీ నాలుగు ఇంజిన్ల భారీ రవాణా విమానం. సైనికులు, ఆయుధ సామగ్రి, ఇతర భారీ సరకులను మారుమూల ప్రాంతాలకు తరలించేందుకు వాయుసేన దీన్ని వినియోగిస్తోంది. న్యోమాలో ఈ విమానం ల్యాండింగ్ కావడం సరిహద్దు ప్రాంతాల్లో సైనిక అవసరాలకు వేగంగా స్పందించే భారత సామర్థ్యాన్ని చాటిందని రక్షణ రంగ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఫిన్‌టెక్, డిజిటల్ బ్యాంకింగ్

రంగాల్లో గ్లోబల్ పెట్టుబడులకు ప్రోత్సాహం

హైటెక్ సిటీలో ఆర్థాఫిన్‌టెక్ కార్యాలయాన్ని మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

ప్రపంచస్థాయి డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం..

ఫిన్‌టెక్, డిజిటల్ బ్యాంకింగ్ రంగాల్లో గ్లోబల్ పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రపంచస్థాయి డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడించారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్‌లో పరిశోధన, అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నామని చెప్పుకొచ్చారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యవంతమైన మానవ వనరుల తయారీకి రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్2047 విజన్‌లో భాగంగా గ్లోబల్ కంపెనీలకు హైదరాబాద్‌ను గమ్యస్థానంగా మారుస్తామని ఉద్ఘాటించారు. బ్యాంకింగ్, అంతర్జాతీయ చెల్లింపులు, డిజిటల్ వాలెట్లలో ఆర్థాఫిన్‌టెక్ సేవలు అందిస్తాయని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

దీపావళి వేళ ప్రధాని మోదీ కీలక సందేశం.. ఈ ఏడాది ఎవరితో పండుగ జరుపుకోనున్నారో తెలుసా?

సైనికులను పరామర్శించడం తన దినచర్యలో భాగమని, ఈ సంప్రదాయాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తానని మోదీ స్పష్టం చేశారు. దేశ సైనికులు ఎంతో ధైర్యసాహసాలతో సరిహద్దులను కాపాడుతున్నారని, వారి సేవలు దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. తన వీడియో సందేశంలో 'నమస్కారం' అంటూ దేశ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రధాని.. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని వివరించారు. ప్రధాని మోదీ ప్రతి ఏడాది దీపావళి సందర్భంగా సరిహద్దుల్లో విధులు నిర్వహించే సైనికులను కలుసుకుని వారితో పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. ఈసారి కూడా సైనికులతో దీపావళి జరుపుకోనున్నట్లు ప్రకటించడంతో ఆయన సందేశం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశ రక్షణలో సైనికుల త్యాగాలను గుర్తుచేస్తూ వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

ఎర్రుపాలెం-నంబూరు రైలు మార్గం 58.10 కి.మీ

తాడికొండ సమీపంలో అమరావతి రైల్వేస్టేషన్

ఇన్నర్ రింగ్ రోడ్డు కారణంగా ఎర్రుపాలెం-నంబూరు రైలు మార్గంలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి.

నాలుగు క్రాసింగ్ స్టేషన్లు, ఐదు హాల్ట్ స్టేషన్ల ఏర్పాటు చేయనున్నారు.



రాజధాని నగరం అమరావతి మీదుగా వెళ్లే ప్రతిపాదిత ఎర్రుపాలెం-నంబూరు రైలు మార్గంలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. గతంలో ఖరారు చేసిన మార్గం 'ఇన్నర్ రింగ్ రోడ్డు'తో కలిసిపోవడంతో, రైల్వే అధికారులు ఈ మార్గాన్ని సర్దుబాటు చేశారు. దీనివల్ల అమరావతి రైల్వే స్టేషన్ కోసం నిర్ణయించిన స్థానాన్ని మార్చాల్సి వచ్చింది. తాజా మార్పుల ప్రకారం, ప్రధాన అమరావతి రైల్వే స్టేషన్‌ను తాడికొండ సమీపంలో నిర్మించనున్నారు. రైలు మార్గ పొడవు పెంపు : ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం (విజయవాడ-కాజీపేట మార్గంలో) వద్ద మొదలై, అమరావతి మీదుగా సాగే ఈ రైలు మార్గం, నంబూరు వద్ద విజయవాడ-గుంటూరు మార్గంతో కలుస్తుంది. మొదట ఈ మార్గం 56.53 కిలోమీటర్ల పొడవున ఉంటుందని భావించగా, తాజా మార్పులతో దీని మొత్తం పొడవు 58.10 కిలోమీటర్లకు పెరిగింది. గతంలో అమరావతి రైల్వే స్టేషన్‌ను నెకల్లు,పెదపరిమి మధ్య నిర్మించాలని అనుకోగా, ఇప్పుడు తాడికొండకు 5 కిలోమీటర్ల దూరంలో నిర్మించాలని నిర్ణయించారు.

క్రాసింగ్, హాల్ట్ స్టేషన్ల వివరాలు:

పెద్దాపురం, చెన్నారావుపాలెం, గొట్టుముక్కల, పరిటాల, కొత్తపల్లి, వడ్డమాను, అమరావతి, తాడికొండ, కొప్పురావూరులలో రైల్వే స్టేషన్లను నిర్మించనున్నారు. వీటిలో పెద్దాపురం, పరిటాల, అమరావతి, కొప్పురావూరు స్టేషన్లు 'క్రాసింగ్ స్టేషన్లు'గా పనిచేస్తాయి. ఇది సింగిల్ ట్రాక్ మార్గం కాబట్టి, ఈ నాలుగు స్టేషన్లలో రెండు నుంచి మూడు అదనపు లైన్లు (లూప్ లైన్లు) ఏర్పాటు చేస్తారు. దీనివల్ల ఒక రైలును పక్కన ఆపి, మరో రైలు వెళ్లేందుకు వీలు కలుగుతుంది. చెన్నారావుపాలెం, గొట్టుముక్కల, కొత్తపల్లి, వడ్డమాను, తాడికొండలలో 'హాల్ట్ స్టేషన్లు' ఉంటాయి. ఇక్కడ కూడా సింగిల్ ట్రాక్ మాత్రమే ఉంటుంది. ప్రయాణికుల రైళ్లు ఇక్కడ ఆగి వెళ్తాయి, కానీ అదనపు ట్రాక్‌లు ఉండవు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రధాన రైల్వే మార్గం 58.10 కిలోమీటర్ల పొడవు ఉండగా, నాలుగు స్టేషన్లలో లూప్ లైన్లు, ఎర్రుపాలెం, నంబూరు వద్ద బైపాస్ లైన్లతో కలిపి మొత్తం 74 కిలోమీటర్ల మేర ట్రాక్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ రైల్వే మార్గాన్ని గంటకు 160 కిలోమీటర్ల వేగంతో రైళు ప్రయాణించేలా రూపొందిస్తున్నారు. కృష్ణా నదిపై నిర్మించే ప్రధాన వంతెన, దాని అనుసంధాన మార్గాలతో కలిపి మొత్తం 4.95 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఈ వంతెన పునాదిని రెండు ట్రాక్‌లకు సరిపడా సామర్థ్యంతో నిర్మిస్తున్నారు.

డిండికి నీళ్లు తీసుకురావడం సాధ్యం కాదు

మొదటి పేజీ తరువాయి

గోదావరి నీళ్లను తీసుకువస్తేనే నల్లగొండ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని అభిప్రాయపడ్డారు. నార్లాపూర్ రిజర్వాయర్ పనులు చేపడితే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డ్యామేజ్ అయ్యిందని చెప్పుకొచ్చారు. ఇక, మహబూబ్ నగర్‌కు నీళ్లు ఇవ్వడానికే చాలా సమయం పడుతుందని, నల్లగొండకు నీళ్లు రావడం సాధ్యం కాదని తెలిపారు. ఈరోజు (శనివారం) డిండి రిజర్వాయర్‌ను కల్వకుంట్ల కవిత సందర్శించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవిత మాట్లాడుతూ.. బస్వాపూర్ రిజర్వాయర్ నుంచి ఉల్పర, శివన్నగూడెంకు నేరుగా గోదావరి నీళ్లు ఇవ్వవచ్చని చెప్పారు. తాము




తీసుకొచ్చిన ప్రతిపాదన ఎలాంటిదో, ఎంత ఉపయోగకరమైనదో ఈ జిల్లాకు చెందిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలుసుకోవాలని అన్నారు. అవసరమైతే ఇంజినీర్లతో తనిఖీ చేయించుకోవాలని సూచించారు. ఎస్ఎల్‌బీసీ పనులు నత్తనడకన సాగుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం తొందరపాటు చర్యల వల్ల సొరంగంలో కార్మికులు మృతిచెందారని ఆరోపించారు. గత ప్రభుత్వం టన్నెల్‌ను కొంత నిర్లక్ష్యం చేసిందని, అందుకు తాను క్షమాపణలు చెబుతున్నట్లు కవిత చెప్పుకొచ్చారు. గోదావరి, కావేరి నదుల అనుసంధానం తుపాకులగూడెం వద్దే జరగాలని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నట్లు కవిత పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేసుగుర్రం అనుకుంటే కీలు గుర్రం అయ్యిందని, సీఎం రేవంత్ చెప్పిందే మళ్లీ మళ్లీ చెబుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యాన్ని, బీఆర్ఎస్ నిద్రమత్తును వదిలించాలంటే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్‌ను గెలిపించాలని కవిత కోరారు. మరోవైపు, పంటలు వేయొద్దంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏమి ఇస్తుందో చెప్పాలని కవిత డిమాండ్ చేశారు.

విశాఖ వేదికగా గ్లోబల్ సమ్మిట్.. ప్రపంచ పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఈ సదస్సు ద్వారా ప్రపంచానికి తెలియజేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. విధాన రూపకర్తలు, పెట్టుబడిదారులు, విద్యాసంస్థలు, అంకుర సంస్థలను అనుసంధానించడం ద్వారా చర్చలను వాణిజ్య, సాంకేతిక భాగస్వామ్యాల దిశగా నడిపించాలని సూచించారు. రాష్ట్రంలో పెట్టుబడులు సురక్షితం, సులభతరం అనే భరోసాను ప్రపంచ పారిశ్రామికవేత్తలకు కల్పించాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, సెమికండక్టర్ రంగాల్లో ఉన్న పెట్టుబడి అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఈ సదస్సులో మొత్తం 1,250 మందికి పైగా దేశ, విదేశీ ప్రతినిధులు పాల్గొంటారని అంచనా. వీరిలో 15 మంది విదేశీ మంత్రులు, 40 మందికి పైగా అంతర్జాతీయ వక్తలు, 350 మంది విదేశీ ప్రతినిధులు, 900 మంది భారతీయ ప్రతినిధులు ఉన్నారు. సింగపూర్, నేపాల్, యూఏఈ, కెనడా, ఈజిప్ట్ వంటి అనేక దేశాల నుంచి ప్రభుత్వ ప్రతినిధులు, మంత్రులు హాజరుకానున్నారు. అలాగే, ప్రపంచ ఆహార కార్యక్రమం, ఆసియా అభివృద్ధి బ్యాంకు, ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొంటారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో ఆరు కీలక అంశాలపై ప్రధానంగా చర్చలు జరగనున్నాయి. వాణిజ్యం-పెట్టుబడులు, వ్యవసాయం-ఆహార భద్రత, నైపుణ్యాలు-అంతర్జాతీయ ఉపాధి, టెక్నాలజీ-భవిష్యత్ పరిశ్రమలు, స్వచ్ఛ ఇంధనం-సుస్థిర వృద్ధి వంటి అంశాలపై నిపుణులు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. వ్యాపార సంస్థల మధ్య కొత్త ఒప్పందాలు, భాగస్వామ్యాలను ప్రోత్సహించేందుకు 400కు పైగా బిజినెస్ టు బిజినెస్ (బీటుబీ), ప్రభుత్వాలతో పరిశ్రమల సంప్రదింపుల కోసం బిజినెస్ టు గవర్నమెంట్ (బీటుజీ) సమావేశాలు ఏర్పాటు



చేశారు. ఈ సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి కొత్త ఊపు వస్తుందని, రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

17 ఏళ్ల నిరీక్షణకు తెర.. కూకట్‌పల్లి ఫ్లాట్లపై సుప్రీం కీలక ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు ఫేజ్-15లో ఇళ్ల కోసం గత 17 ఏళ్లుగా నిరీక్షిస్తున్న కొనుగోలుదారులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. వివాదంలో ఉన్న 101 ఫ్లాట్లను ఈ నెల 23వ తేదీలోగా కొనుగోలుదారుల పేరిట రిజిస్ట్రేషన్ చేయాలని తెలంగాణ హౌసింగ్ బోర్డును సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ కేవీ విశ్వనాథన్, జస్టిస్ అరుణ్ పల్లిలతో కూడిన ధర్మాసనం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. వాయిదాల చెల్లింపుల్లో జాప్యం జరిగిన వారి నుంచి 14 శాతం వడ్డీ వసూలు చేయాలా? వద్దా? అనే అంశాన్ని హైకోర్టు తేల్చే వరకు వేచి చూడాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే, వడ్డీ వివాదం తేలే వరకు కొనుగోలుదారులను ఇబ్బంది పెట్టకూడదని పేర్కొంటూ, తక్షణమే రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. హైకోర్టులో కేసు పరిష్కారమయ్యే వరకు ఈ ఇళ్లను ఇతరులకు విక్రయించడం లేదా



బదిలీ చేయడం వంటి చర్యలు చేపట్టరాదని అటు హౌసింగ్ బోర్డుకు, ఇటు కొనుగోలుదారులకు న్యాయస్థానం ఆంక్షలు విధించింది. 2009లో హౌసింగ్ బోర్డు 'సంపూర్ణం' పథకం కింద కేపీహెచ్‌బీలో ఇళ్లను కేటాయించింది. తొలుత ఫ్లాట్ ధరను రూ.30.80 లక్షలుగా నిర్ణయించి, ఆ తర్వాత దానిని రూ.47.85 లక్షలకు పెంచడంతో వివాదం మొదలైంది. ర్మాణంలో జాప్యం, అదనపు ధరల వసూలుపై కొనుగోలుదారులు వినియోగదారుల ఫోరం నుంచి జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (ఎన్‌సీడీఆర్‌సీ) వరకు న్యాయపోరాటం చేశారు. బోర్డు వైపు నుంచే జాప్యం జరిగిందని నిర్ధారించిన ఎన్‌సీడీఆర్‌సీ, కొనుగోలుదారుల నుంచి 14 శాతం వడ్డీ వసూలు చేయడం సమర్థనీయం కాదని గతంలో తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాలు చేస్తూ హౌసింగ్ బోర్డు తొలుత హైకోర్టును, ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా.. తమ వైపు నుంచి జరిగిన ఆలస్యానికి 6 శాతం వడ్డీ చెల్లిస్తామని, అయితే కొనుగోలుదారుల నుంచి మాత్రం 14 శాతం వడ్డీ వసూలుకు అనుమతించాలని బోర్డు కోరింది. బోర్డు వాదనను తోసిపుచ్చిన ధర్మాసనం, బాధితుల 17 ఏళ్ల నిరీక్షణకు ముగింపు పలుకుతూ రిజిస్ట్రేషన్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది.

బీజేపీ మన ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా డ్యామేజ్ చేసింది'- సోనియా గాంధీ విమర్శలు

మొదటి పేజీ తరువాయి

తర్వాత కూడా వ్యవస్థలను పునరుద్ధరించడం అంత సులభం కాదని అభిప్రాయపడ్డారు. ఇందుకు కొంత సమయం పడుతుందని, రాజకీయ పార్టీల నుంచి గట్టి ప్రయత్నం అవసరమని చెప్పారు. ప్రజలు ప్రస్తుతం అసహనానికి గురవుతున్నారని, దేశంలో జరుగుతున్న పరిణామాలను గుర్తిస్తున్నారని అన్నారు. అయినప్పటికీ తాను ఆశావాదంతో ఉన్నానని, దేశంలో మళ్లీ మంచి పాలన రావడాన్ని ప్రజలు స్వాగతిస్తారని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

ఎమర్జెన్సీపై ఇందిరా గాంధీ నిర్ణయం

1975లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీపై కూడా సోనియా గాంధీ తన అభిప్రాయాలను వెల్లడించారు. ఆ 21 నెలల కాలంలో ప్రజాస్వామ్య హక్కులపై ఆంక్షలు విధించినప్పటికీ, ఆ తర్వాత ఇందిరా గాంధీ పరిస్థితిని గుర్తించి ప్రజాస్వామ్య మార్గంలోనే ముందుకెళ్లారని చెప్పారు. ఎమర్జెన్సీ ముగిసిన తర్వాతే, ఆ సమయంలో జరిగిన పరిణామాల తీవ్రత తనకు పూర్తిగా అర్థమైందని తెలిపారు. ప్రజాస్వామ్య హక్కులను పరిమితం చేయడంతో పాటు హెబియస్ కార్పస్ హక్కును కూడా నిలిపివేశారని గుర్తుచేశారు. అయితే అప్పటి చర్యలన్నీ రాజ్యాంగబద్ధంగానే జరిగాయని ఆమె వ్యాఖ్యానించారు. ఆ కాలం నాటి పరిస్థితులను ఇందిరా గాంధీ కోణంలో పరిశీలిస్తే, ఆమె ఎదుర్కొన్న సవాళ్లు అర్థమవుతాయని సోనియా అన్నారు. హింసాత్మక నిరసనలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా రవాణా వ్యవస్థలకు నిప్పు పెట్టడం, విస్తృత స్థాయిలో అశాంతి నెలకొనడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయని వివరించారు. అంతేకాకుండా అధికార యంత్రాంగం, సాయుధ దళాలు ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించాలనే పిలుపులు కూడా వచ్చాయని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ విధించినప్పటికీ, ఆ తర్వాత ఇందిరా గాంధీ ప్రజాస్వామ్య ప్రక్రియకు తిరిగి వచ్చారని సోనియా గుర్తుచేశారు. పరిస్థితులను స్వయంగా సమీక్షించి 1977 మార్చిలో సార్వత్రిక ఎన్నికలకు పిలుపునిచ్చారని చెప్పారు. ఎమర్జెన్సీ సమయంలో జరిగిన అరాచకాలు, దురాగతాలపై అనంతరం బహిరంగంగా విచారం వ్యక్తం చేసి క్షమాపణలు చెప్పారని తెలిపారు. గతంలో జరిగిన పరిణామాలను, ఆ తర్వాతే సరైన దృక్పథంతో విశ్లేషించగలమని సోనియా అభిప్రాయపడ్డారు. ఎమర్జెన్సీ సమయంలో జరిగిన తప్పులను గుర్తించి ఎన్నికలకు వెళ్లిన విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు.

తన ఆత్మకథలో ప్రేమకథ

ఇంటర్వ్యూలో తన ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' గురించి కూడా సోనియా గాంధీ మాట్లాడారు. ఈ పుస్తకం కేవలం తన వ్యక్తిగత ప్రేమకథ మాత్రమే కాదని, తన జీవితంలో చోటుచేసుకున్న అనేక కీలక పరిణామాలను వివరిస్తుందని చెప్పారు. మాజీ ప్రధాని, తన భర్త రాజీవ్ గాంధీతో పరిచయం, ఆయన కుటుంబంతో ఏర్పడిన అనుబంధం, ఆ కుటుంబం ద్వారా భారతదేశంతో తనకు ఏర్పడిన సంబంధం వంటి విషయాలను ఇందులో వివరించినట్లు తెలిపారు.



రాజీవ్ కుటుంబాన్ని, ఈ దేశాన్ని ప్రేమించడం మొదలుపెట్టిన తీరు ఇందులో ఉంటుందని చెప్పారు. రాజీవ్ గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు, ఆ త్యాగాల వెనుక ఉన్న లక్ష్యాలకు ముప్పు ఏర్పడటం, కాంగ్రెస్ పార్టీ బలహీనపడుతున్న పరిస్థితులు తనను ప్రజా జీవితంలోకి వచ్చేలా చేశాయని సోనియా వెల్లడించారు. ఇంతకాలం తన జీవితంలోని ఈ విషయాల గురించి మాట్లాడాలనే ఆసక్తి తనకు లేదని, అయితే ఇప్పుడు వాటిని పుస్తక రూపంలో పంచుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పేరుతో వెలువడిన ఈ స్వీయచరిత్రలో సోనియా గాంధీ జీవిత ప్రయాణాన్ని వివరించారు. యుద్ధానంతర ఇటలీలో గడిపిన బాల్యం నుంచి భారతదేశానికి రావడం వరకు జరిగిన పరిణామాలను ఇందులో పొందుపరిచినట్లు ఆమె పేర్కొన్నారు.

ఇరాన్‌తో ట్రంప్ మరో యుద్ధానికి సిద్ధమా? అమెరికా రాజకీయాల్లో పెరుగుతున్న ఒత్తిడి!

మొదటి పేజీ తరువాయి

అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి ఎదురైన భారీ పరాజయం తర్వాత ట్రంప్ వైఖరిలో ఈ మార్పులు కనిపిస్తున్నాయి. ఇరాన్‌తో యుద్ధం పట్ల అమెరికా ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత కూడా ఆయనపై ఒత్తిడి పెంచుతోంది. దీంతో మరోసారి సైనిక చర్యకు దిగాలా? లేక దౌత్యపరమైన పరిష్కారానికి ప్రయత్నించాలా? అనే విషయంలో వైట్‌హౌస్ సందిగ్ధంలో పడింది. మధ్యంతర ఎన్నికల్లో ఎదురైన ఎదురుదెబ్బకు ఇరాన్ యుద్ధం కూడా ఒక కారణమని ట్రంప్ అంగీకరించారు. అయితే, గురువారం మీడియాతో మాట్లాడుతూ అవసరమైతే ఇరాన్‌లో మిగిలిన లక్ష్యాలను కూడా ధ్వంసం చేయాల్సి రావచ్చని హెచ్చరించారు. శుక్రవారం అమెరికా బలగాలు ఇరాన్‌లోని ఖేష్మ్ ద్వీపంపై మరోసారి దాడులు నిర్వహించాయి. వీటిని స్వల్పస్థాయి దాడులుగా ట్రంప్ అభివర్ణించారు. ఇరాన్‌కు చెందిన క్షిపణి రక్షణ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నట్లు అమెరికా వెల్లడించింది. మరోవైపు, ఖేష్మ్ ద్వీపంలోని సుజా ప్రాంతంలో రెండు క్షిపణులు పడినట్లు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ ఐఆర్ఎన్ఏ పేర్కొంది.

అణు కేంద్రాలపై దాడుల భయం.. ముందస్తు ఏర్పాట్లు

ఇరాన్‌పై అమెరికా మరోసారి దాడులు చేస్తే అణు కేంద్రాలు కూడా లక్ష్యంగా మారవచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అణు కేంద్రాలకు సమీపంలోని ప్రజలకు అయోడిన్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అణు ప్రమాదం సంభవించినప్పుడు వెలువడే రేడియేషన్ ప్రభావం నుంచి థైరాయిడ్ గ్రంథిని కొంతవరకు రక్షించేందుకు ఈ మాత్రలు ఉపయోగపడతాయి. ముఖ్యంగా బుషెహర్ నగరంలో ఆరోగ్య అధికారులు ఈ పంపిణీ చేపట్టినట్లు ఇరాన్‌కు చెందిన యంగ్ జర్నలిస్ట్స్ క్లబ్ తెలిపింది. అక్కడే దేశంలోని ఏకైక పనిచేస్తున్న అణు విద్యుత్ కేంద్రం ఉంది. మరోవైపు, భూగర్భంలో భారీ సొరంగాలు, రక్షణ వ్యవస్థలు ఉన్నాయని భావిస్తున్న పికాక్స్ మౌంటైన్ కేంద్రంపై అమెరికా దాడి చేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు బ్రిటన్‌కు చెందిన టైమ్స్ పత్రిక కథనం పేర్కొంది. అయితే, అణు కేంద్రాలపై దాడులకు సంబంధించి అమెరికా నుంచి



అధికారిక ప్రకటన వెలువడలేదు.

హోర్ముజ్ జలసంధి దగ్గరే అసలు సమస్య

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలకు ప్రధాన కారణాల్లో హోర్ముజ్ జలసంధి ఒకటి. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన ఈ మార్గాన్ని తిరిగి తెరవాలంటే అమెరికా కొన్ని షరతులను అంగీకరించాలని ఇరాన్ కోరుతోంది. ఆంక్షల ఎత్తివేత, స్తంభింపజేసిన ఆస్తుల విడుదల, ఇరాన్ నౌకాశ్రయాలపై అమెరికా నౌకాదళ దిగ్బంధం తొలగింపు, భవిష్యత్తులో దాడులు జరగవనే హామీ వంటివి ఇందులో ఉన్నాయి. అయితే, ఇరాన్ షరతులకు తలొగ్గేది లేదని ట్రంప్ గతంలో స్పష్టం చేశారు. ఈ పరిస్థితుల్లో యుద్ధాన్ని కొనసాగిస్తే దేశీయంగా రాజకీయ నష్టం, వెనక్కి తగ్గితే అంతర్జాతీయంగా ప్రతిష్ఠ దెబ్బతినే ప్రమాదం ఆయన ముందుంది.

మళ్లీ యుద్ధమా? చర్చలతో పరిష్కారమా?

అమెరికా సెంట్రల్ కమాండ్ మరోసారి భారీ సైనిక చర్యలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆక్సియోస్ కథనం వెల్లడించింది. మరోవైపు, అమెరికా దాడులు పునఃప్రారంభమైతే ఇప్పటివరకు ఇచ్చిన ప్రతిస్పందన కంటే తీవ్రంగా వ్యవహరిస్తామని ఇరాన్ హెచ్చరిస్తోంది. గల్ఫ్ ప్రాంతంలోని డేటా సెంటర్లు, ఏఐ కేంద్రాలు, కీలక మౌలిక సదుపాయాలపైనా దాడులు జరిగే అవకాశం ఉందని గతంలో హెచ్చరించింది. అయితే దౌత్య ప్రయత్నాలు కూడా కొనసాగుతున్నాయి. ఖతార్ మధ్యవర్తిత్వంతో ఇరాన్ కొత్త అణు, శాంతి ప్రతిపాదనను అమెరికాకు పంపినట్లు రాయిటర్స్ నివేదించింది. అమెరికా ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇరు దేశాలు చర్చలకు సిద్ధంగా ఉన్నాయని సంకేతాలు ఇస్తున్నప్పటికీ, పరస్పర షరతులే అడ్డంకిగా మారాయి. ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్‌రహ్మాన్ అల్‌థానీ కూడా యుద్ధానికి ముగింపు పలికే ఒప్పందం కోసం సరైన సమయం కోసం ఎదురుచూడకుండా ఇరు దేశాలు ముందుకు రావాలని సూచించారు. మొత్తంగా చూస్తే, ట్రంప్‌కు ఇప్పుడు యుద్ధం కంటే దాని పరిణామాలే పెద్ద సవాలుగా మారాయి. అమెరికాలో రాజకీయ ఒత్తిడి, ఇరాన్ ప్రతిఘటన, అంతర్జాతీయ చమురు రవాణాపై ప్రభావం.. ఈ మూడు అంశాలు ఆయన తదుపరి నిర్ణయాన్ని ప్రభావితం చేయనున్నాయి. మరోసారి దాడులు జరుగుతాయా? లేక చర్చలతో ఉద్రిక్తతలు తగ్గుతాయా? అనేది రానున్న రోజుల్లో తేలనుంది.

సంపాదకీయం

నిరసనలన్నీ ముస్లింల ఖాతాలోనే..!

ప్రపంచ దేశాల్లో ఇప్పుడొక ఒక విచిత్రమైన సంప్రదాయం కొనసాగుతోంది. తినడానికి తిండి దొరక్కపోయినా, ఉద్యోగాలు లేకపోయినా, మంచిచదువు అందకపోయినా, వైద్యం దొరక్కపోయినా ప్రజలు ప్రభుత్వాలను ప్రశ్నిస్తారు. ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పుకోలేక పాలకులు ఆ నిందను ముస్లింల మెడకు చుడుతున్నారు. ఫ్రాన్స్, గ్రీస్, ఇటలీ తదితర యూరోపియన్ దేశాలలో యువతరం పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేస్తున్నది. ఈ అసంతృప్తికి పరిష్కారం చూడమని సలహా ఇవ్వాల్సిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'పారిస్ అతి త్వరలో ముస్లింల నగరంగా మారబోతోంది!' అని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యూయేల్ మేక్రాన్‌ను హెచ్చరించాడు. భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి జ్ఞానేశ్‌కుమార్ రాజీనామాను కోరుతూ ఢిల్లీ జంతర్ మంతర్‌లో నిరసన ప్రదర్శనకు కాక్రోచ్ జనతా పార్టీ పిలుపు ఇచ్చినపుడు దాన్ని ఆపడానికి మోదీ సర్కార్ జెన్‌జీపై ఉక్కుపాదం మోపింది. ఏకంగా 30 వేల మందికి పైగా సాయుధ బలగాల్ని మోహరించింది, నిషేధాజ్ఞలు పెట్టింది, మొబైల్ ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేసింది. 45 మెట్రో స్టేషన్లను మూసివేసి, ఢిల్లీకి వచ్చే దాదాపు 250 రైళ్లను రద్దు చేసింది. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు లేదా అన్న ప్రశ్నకు ప్రభుత్వం దగ్గర ఒక గొప్ప సమాధానం ఉంది. అది అప్పుడప్పుడు నోటితో చెపుతుంది, కుదరనప్పుడు సోషల్ మీడియా వాడుతుంది. 'సాధారణంగా ఈ రైళ్లలో ఒక నిర్దిష్ట వర్గానికి చెందిన ప్రయాణికుల రిజర్వేషన్లు 10 నుంచి 15శాతం మాత్రమే ఉంటాయట. కానీ అక్టోబర్ 9, 10 తేదీల్లో ఆ సంఖ్య 40 నుంచి 60 శాతానికి పెరిగిపోయిందట! ఎవరీ నిర్దిష్టవర్గం? ముస్లింలు అని చెప్పకనే చెప్పారు. ప్రభుత్వం నిందలు వేస్తుంది. ఆధారాలు చూపదు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనేవి మన రాజ్యాంగ ఆదర్శాలు. ఈ మహోన్నత భావాల పుట్టినిల్లు 1789 నాటి ఫ్రెంచ్ విప్లవం. ఇప్పుడు ఆ పుట్టినింటిలోనే ఈ ఆదర్శాలకు ముప్పు వచ్చింది. ప్రస్తుత ఫ్రాన్స్ పరిస్థితి విక్టర్ హ్యూగో 1862లో రాసిన 'లే మిజరబుల్స్' ఫ్రెంచ్ నవలకు పోలి ఉంది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఈ నవల అనేకభాషల్లో అనువాదమయింది. తెలుగులో రెండుసార్లు బీదలపాట్లు పేరుతో సినిమా గా వచ్చింది. పిల్లల ఆకలిని చూడలేక రొట్టెను దొంగిలించి జైలు పాలవుతాడు ప్రధానపాత్ర జీన్ వాల్జీన్. పిల్లల్ని చూడాలని జైలునుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడంతో శిక్షను 19 ఏళ్లకు పెంచుతారు. ఇటీవల ప్రపంచ దేశాలన్నింటిలోనూ సంపద పంపకాల్లో ఒక సాధారణ నియమం కనిపిస్తున్నది. దేశ సంపదలో అత్యధికం కొద్ది కుటుంబాల చేతుల్లో కేంద్రీకృతమవుతోంది. అతి తక్కువ సంపదను అత్యధిక కుటుంబాలు పంచుకోవాల్సి వస్తున్నది. ఫ్రాన్స్‌లో ప్రభుత్వ విద్యాసంస్థల్ని మూసేస్తున్నారు, క్లాస్ రూములు కిక్కిరిసిపోతున్నాయి. టీచర్లు లేరు. జీతాలు ఇంటి అద్దె చెల్లించడానికి కూడ సరిపోవడం లేదు. ఇంట్లో ఒక్కరికి ఆరోగ్య సమస్య వచ్చినా కుటుంబం రోడ్డున పడాల్సి వస్తోంది. ఈ దయనీయ పరిస్థితుల మీద పత్రికలు పుంఖాను పుంఖలుగా కథనాలు ప్రచురించాయి. సెప్టెంబర్‌లో అసహనం బద్దలయింది, అక్టోబర్‌లో తార స్థాయికి చేరుకుంది. సీజేపీ నాయకులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకాల జ్యుడిషియల్ కస్టడీ కేసు విచారణకు వచ్చినపుడు ఢిల్లీ హైకోర్టు బెంచి మీరిద్దరూ జెన్‌జీ కాదుకదా? అని ఒక ఆసక్తికర వ్యాఖ్య చేసింది. 19972012 మధ్య కాలంలో పుట్టిన వారిని జెన్‌జీ అంటారు. వాళ్ళిద్దరూ అంతకన్నా ముందు పుట్టారని హైకోర్టు బెంచి గుర్తు చేసింది. ఫ్రాన్స్‌లో నిరసన ప్రదర్శనలకు నాయకత్వం వహిస్తున్న ర్యాఢ్ రానీ 2007లో పుట్టాడు. అచ్చమైన జెన్‌జీ. ముక్కుపచ్చలారని ఈ 19 యేళ్ళ కుర్రాడు హైస్కూలు విద్యార్థి యూనియన్ యాక్టివిస్టు. ఇప్పుడు ఇదొక ట్రెండ్. పటిష్ఠమైన నిర్మాణాలున్న వ్యక్తులు, సంస్థలు చేయలేని అద్భుతాలను 'కుర్రకుంకలు' చేసేస్తున్నారు. వీళ్లు ఎంతకాలం నిలబడతారూ వంటి ప్రశ్నలు సహజంగానే ముందుకు వస్తాయి. సీజేపీ నాయకుడు అభిజిత్ దీప్కేమీద మన దగ్గర కూడ అప్పుడే గుసగుసలు మొదలయ్యాయి. నిజానికి అతను చేయాల్సిన పనిని ఈ పాటికే చేశాడు. సింహాసనాన్ని వణికించాడు, ఆ సింహాసనం మీద ప్రజల్లో భయాన్ని పోగొట్టేశాడు. సీజేపీ నిలదొక్కుకుంటుందా? ఎవరితో జత కడుతుంది? వగైరాలన్నీ జరగవచ్చు, జరక్కపోనూవచ్చు. అయినప్పటికీ అభిజిత్ ఈ పాటికే చేసిన పని చరిత్రలో నిలిచిపోతుంది. ఫ్రాన్స్ నిరసన ప్రదర్శనల్లో మనకు టోపీవాలాలు, బుర్ఖా మహిళలు కనిపించరు. కానీ, ట్రంప్ వంటివాళ్కు వాళ్లందర్నీ ముస్లింల ఖాతాలో వేస్తున్నారు. కొత్త పౌరసత్వ చట్టానికి వ్యతిరేకంగా సాగిన షాహీన్ బాగ్ ఉద్యమం అచ్చంగా ముస్లిం మహిళలు నడిపిన కార్యక్రమం. ఈ జంతర్ మంతర్ ఉద్యమం అలా కాదు. నిరసనల్లో చాలా అరుదుగా మాత్రమే ముస్లింలు కనిపిస్తారు. అయినప్పటికీ ముస్లింలే దాన్ని నిర్వహిస్తున్నారని ప్రభుత్వవర్గాలు ప్రచారం చేస్తున్నాయి.

అమెరికన్ ఓటర్ల ధర్మాగ్రహమిది!



నవంబర్ 3న అమెరికా ఓటర్లు ఇచ్చిన తీర్పు– ఒక పార్టీ గెలుపు, మరో పార్టీ ఓటమి అనే దానికంటే చాలా పెద్దది. అవినీతి, ఆకాశాన్ని అంటుతున్న ధరలు, అధికార దుర్వినియోగం, నెరవేరని వాగ్దానాలపై ఓటర్లు చేసిన తిరుగుబాటు ఇది. దాదాపు అయిదు దశాబ్దాల క్రితం వాటర్‌గేట్ కుంభకోణం సమయంలో అధ్యక్షుడి అవినీతి కారణంగా పాలకపక్షానికి ఇలాంటి పరాభవమే ఎదురైంది. ఇప్పుడు సెనేట్‌లో డెమోక్రాట్ల బలం కనీసం 54కి చేరింది. ప్రతినిధుల సభలోనూ వారు భారీ మెజారిటీ సాధించారు. అత్యధిక జనాభా గల పది రాష్ట్రాల్లో తొమ్మిదింటిలో జనవరి నుంచి డెమోక్రటిక్ గవర్నర్లే ఉంటారు. రిపబ్లికన్ నేత, ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిసాంటిస్ మాటల్లోనే చెప్పాలంటే, ఇది తమ పార్టీకి 'దాదాపు అంతరించిపోయే స్థాయి' దెబ్బ! అమెరికన్ ఓటర్ల మనోగతం సర్వేల్లోనే స్పష్టంగా బయటపడింది. ప్రభుత్వంలో అవినీతి, జీవనవ్యయం, ఇరాన్ యుద్ధం కీలక అంశాలని అత్యధిక సంఖ్యలో చెప్పారు. ధరల విషయంలో ఓటర్ల ఆవేదన మరింత సూటిగా ఉంది. గతంలో ట్రంప్‌నకు ఓటేసిన ఒక తెలుగు ఓటరు ఎన్నికల రాత్రి నాతో ఇలా అన్నారు– 'ఇదివరకు ఏదైనా కొనాలంటే ఆలోచించేవాణ్ని కాదు. ఇప్పుడు ప్రతిదానికీ తడుముకోవాల్సి వస్తోంది'! ట్రంప్ మాట మీద నిలబడకపోవడమే ఈ పరిస్థితులన్నింటికీ కారణమైంది. ఆయన ఏకపక్షంగా విధించిన సుంకాలు, మొదలుపెట్టిన యుద్ధం కలిసి ధరలను పెంచాయి. అందుకు నిరసనగానే మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లను గెలిపిస్తే ఒక్కొక్కరికీ అయిదు వేల డాలర్లు ఇస్తామంటూ ఎరవేసినా ఓటర్లు లొంగలేదు. క్షమాభిక్షల అమ్మకాలు, క్రిప్టో వ్యాపారాలు, అధ్యక్షుడి కుటుంబానికి దక్కిన కాంట్రాక్టులు వంటి వాటినీ ఓటర్లు అతిపెద్ద సమస్యలుగా చూశారు. అధికార దుర్వినియోగం, వలసదారుల పట్ల క్రూరత్వం, విమర్శకులపై కక్ష సాధింపు రాజకీయాలు వారిని కలవరపెట్టాయి. ఏ తప్పునకూ జవాబుదారీతనం లేకపోవడం, ప్రాథమిక మర్యాద కూడా పాటించని మాటలు వారికి ఆందోళన కలిగించాయి. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా వైట్‌హౌస్ బాల్‌రూమ్ ప్రాజెక్టు, కట్టడాలకు తన పేరు పెట్టుకోవడం వంటి ట్రంప్ ఆర్భాటాలతో ఓటర్లు విసిగి వేసారిపోయారు. అన్నిటికీ మించి, పాలనలో అసమర్థత. రెండేళ్లుగా ఓర్చుకున్న ప్రజాగ్రహమంతా బ్యాలెట్ పెట్టెలో బహిర్గతమైంది.

బెడిసికొట్టిన పథకాలు

ఈ ఎన్నికల్లో అన్నిటికంటే ఎక్కువగా బయటపడింది ట్రంప్ అహంకారం. తాను ఎవరిని నిలబెట్టినా తన అనుచరులు కళ్లు మూసుకుని ఓటేస్తారన్న ధీమా ఆయనది. ఇది సొంత ఓటర్ల పట్ల ఆయనకు ఉన్న చులకన భావానికి నిదర్శనమన్నది పలువురు ప్రముఖ రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. టెక్సాస్‌నే తీసుకోండి... అక్కడ అనుభవజ్ఞుడైన సిట్టింగ్ సెనేటర్ జాన్ కార్నిన్ మళ్లీ బరిలో నిలిచారు. ఆయనను కాదని, అవినీతి ఆరోపణలతో సొంత పార్టీ శాసనసభ్యులే అభిశంసించిన కెన్ ప్యాక్స్‌టన్‌కు ట్రంప్ మద్దతు పలికారు. ఎలాన్ మస్క్ దాదాపు 19 కోట్ల డాలర్లను కుమ్మరించినా నవంబర్ 3న ప్యాక్స్‌టన్ గట్టెక్కలేదు. జేమ్స్ టాలరికో ఆయనపై భారీ ఆధిక్యంతో గెలిచారు. ఆ ఊపులో టెక్సాస్‌లో ఎన్నికలు జరిగిన రాష్ట్రస్థాయి పదవులన్నింటినీ డెమోక్రాట్లే గెలుచుకున్నారు. 'టెక్సాస్‌లో అన్నీ భారీగా ఉంటాయి' అన్న నానుడిని డెమోక్రాట్ల విజయం మరోసారి నిజం చేసింది. సౌత్ కరోలినా సంగతి మరీ విస్మయకరం. దేశీయ, విదేశాంగ విధానాలపై కనీస అవగాహన లేని డార్లిన్ గ్రాహంను తమ అభ్యర్థిగా ట్రంప్ ఏరికోరి ఎంచుకున్నారు. కొన్నాళ్ల క్రితం అకస్మాత్తుగా మరణించిన సెనేటర్ లిండ్సే గ్రాహంకు చెల్లెలు కావడం, ట్రంప్ మాటకు ఎదురు చెప్పకపోవడం మాత్రమే ఆమె అర్హతలు. రిపబ్లికన్ కంచుకోట అయిన ఈ రాష్ట్రంలో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి, పిల్లల వైద్యురాలైన డాక్టర్ అనీఆండ్రూస్ గెలిచి చరిత్ర సృష్టించారు. ఈ రెండు రాష్ట్రాల్లోనూ గతంలో ట్రంప్‌నకు ఓటు వేసినవారే ఈసారి ఆయనకు ఎదురు తిరిగారు. 'మేము మీ బానిసలం కాదు' అని సందేశమిచ్చారు. ఓటర్లు ట్రంప్‌తో పాటు, ఆయనను ప్రశ్నించకుండా తలూపిన వారినీ శిక్షించారు. మెయిన్ సెనేటర్ సూజన్ కాలిన్స్ తనను తాను స్వతంత్ర గళంగా చెప్పుకొంటారు. కానీ ట్రంప్‌నకు వ్యతిరేకంగా ఒక్కసారైనా నిర్ణయాత్మక ఓటు వేశారా అని అడిగితే ఆమె దగ్గర జవాబు లేదు. అందుకే ఇప్పుడు ఓటర్లు సూజన్‌ను తిప్పికొట్టారు. ట్రంప్ ఆదేశాలతో టెక్సాస్, ఒహాయోలలో నియోజకవర్గాల సరిహద్దులు మార్చిన పథకాలు కూడా బెడిసికొట్టాయి. ఇంతటి ఓటమి తర్వాత కూడా ట్రంప్ ఆత్మపరిశీలన చేసుకోలేదు. ఎన్నికల తర్వాత ఆయన పెట్టిన మొదటి విలేకరుల సమావేశం కూడా బాల్‌రూమ్ నిర్మాణం గురించే!

'మాగా' ఉద్యమం ముగిసినట్లేనా?

ఈ ఫలితాల తర్వాత అమెరికాలో అందరి నోటా ఇదే ప్రశ్న. రిపబ్లికన్ పార్టీ బతికి బట్టకట్టవచ్చు. కానీ ట్రంప్ వ్యక్తిపూజపై నిలిచిన మాగా ప్రాభవం మాత్రం ఈ ఎన్నికలతో బీటలు వారింది. 2024లో ట్రంప్‌నకు, రిపబ్లికన్ పార్టీకి మద్దతిచ్చిన ఎంతోమంది భారతీయ అమెరికన్లు ఈసారి డెమోక్రాట్ల వైపు మొగ్గు చూపారు. పలువురు 'మాగా' ప్రచారకర్తలు సామాజిక మాధ్యమాల్లో భారతీయులపై విరజిమ్ముతున్న విద్వేషం వారిని తీవ్రంగా బాధించింది. భారతీయ అమెరికన్లపై జాత్యహంకార వ్యాఖ్యలు చేసిన రిపబ్లికన్ అభ్యర్థి బో ఫ్రెంచ్‌ను టెక్సాస్ రైల్‌రోడ్ కమిషనర్ ఎన్నికల్లో ఓటర్లు ఓడించారు. పియా దాండియా, డాక్టర్ అమీష్ షా, సుహాస్ సుబ్రహ్మణ్యం వంటి వారు గెలిచారు. భారతీయ అమెరికన్ల పాలిట శాపంలా మారిన వివాదాస్పద మాగా అభ్యర్థి వివేక్ రామస్వామి ఒహాయో గవర్నర్ ఎన్నికల్లో ఓడిపోయారు. అందుకే ఈసారి దీపావళి ఎంతోమంది ప్రవాస భారతీయులకు ప్రత్యేకమైనది. ఇప్పుడు డెమోక్రాట్లపై పెద్ద బాధ్యత ఉంది. ఓటర్లు కోరుతున్నది ప్రతీకారం కాదు, జవాబుదారీతనం. ధరలు తగ్గించాలి, అవినీతిని ప్రక్షాళన చేయాలి. ఇందులో విఫలమైతే రెండేళ్ల తర్వాత ఇదే ఓటర్లు వారికీ ఇదే గుణపాఠం చెబుతారు.

సాగు సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు



భారతీయ ఆర్థిక వ్యవస్థకు పునాది వంటి వ్యవసాయ రంగం తీవ్ర సవాళ్లు ఎదుర్కొంటోంది. వాతావరణ మార్పులు, సాంకేతికత లేమి, దళారుల పీడన, మౌలిక వసతుల లేమితో ఇబ్బందులు పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయానికి వాణిజ్య విలువలను జోడించడం ద్వారా ఆ రంగాన్ని ప్రోత్సహించాలి. ఈ నేపథ్యంలో సాంకేతికత, నూతన వ్యాపార ఆలోచనలతో రైతులకు లాభసాటి మార్గాలను చూపే విషయంలో 'అగ్రిప్రెన్యూర్'ల పాత్ర కీలకం కానుంది. అగ్రిటెక్ స్టార్టప్ పథకాలతో ప్రభుత్వాలు సాగురంగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద దేశవ్యాప్తంగా అగ్రి-బిజినెస్ ఇంక్యుబేటర్లను ఏర్పాటు చేశారు. అగ్రిక్లినిక్స్, అగ్రిబిజినెస్ సెంటర్స్ (ఏసీఏబీసీ) పథకం వ్యవసాయ డిప్లొమా, డిగ్రీ చదివిన వారికి ఉపయోగపడుతోంది. సొంతంగా అగ్రిక్లినిక్ ప్రారంభించడానికి సబ్సిడీ లభిస్తుంది. అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఏఐఎఫ్)తో కోల్డ్ స్టోరేజ్, డ్రోన్ సర్వీసెస్, సార్టింగ్, ప్యాకేజింగ్ యూనిట్లు పెట్టాలనుకునే యువతకు రుణాలపై వడ్డీ రాయితీ అందుతుంది. డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ పథకం ద్వారా ప్రభుత్వం వ్యవసాయ డేటాను ఉచితంగా అందుబాటులోకి తెస్తోంది. స్టార్టప్ ఇండియా ఫండ్ ఆఫ్ ఫండ్స్ కింద అగ్రిటెక్ స్టార్టప్‌ల కోసం నిధులను కేటాయించారు. అదేవిధంగా నాబార్డ్ ద్వారా బ్లెండెడ్ క్యాపిటల్ ఫండ్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది.

విజయాల వెనుకే...

ప్రస్తుతం దేశంలో సూక్ష్మస్థాయి నుంచి భారీస్థాయిదాకా 50-80 వేల కంటే ఎక్కువమంది అగ్రిప్రెన్యూర్లు క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అగ్రిటెక్ స్టార్టప్‌ల సంఖ్య 4,990 దాటింది. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఏసీఏబీసీ పథకం ద్వారా ఇప్పటిదాకా 80వేలమందికి పైగా వ్యవసాయ పట్టభద్రులు శిక్షణ పొందారు. వారిలో 35-40 వేలమంది వరకు స్వతంత్ర అగ్రిసంస్థలను స్థాపించి విజయవంతంగా ముందుకు సాగుతున్నారు. ఇందులో దేహాత్ సంస్థ ఏఐ సహాయంతో విత్తనాల ఎంపిక నుంచి పంట విక్రయం వరకు రైతులకు కావాల్సిన సమగ్ర సేవలను ఒకే వేదికపై తెచ్చింది. అధునాతన సరఫరా వ్యవస్థ ద్వారా రైతుల నుంచి నేరుగా ఉత్పత్తులను సేకరించి, దళారుల ప్రమేయం లేకుండా రిటైల్ వ్యాపారులకు నింజాకార్ట్ కంపెనీ చేరవేస్తోంది. పంటకోత అనంతర నిల్వ వసతులు, గిడ్డంగులు, పంట నిల్వ ఆధారిత రుణాలను అందిస్తూ ఆర్య.ఏజీ సంస్థ చిన్న రైతులకు అండగా నిలుస్తోంది. ఐవోటీ పరికరాల ద్వారా వాతావరణం, నేలలో తేమ ఆధారంగా కచ్చితమైన సమాచారాన్ని అందిస్తూ ఫసల్ స్టార్టప్ సాగు వ్యయాన్ని తగ్గిస్తోంది. గరుడ ఏరోస్పేస్ డ్రోన్ల సాంకేతికతతో పురుగు మందుల పిచికారీ, పంట ఆరోగ్య సర్వేలను వేగవంతం చేసింది. అగ్రిక్లినిక్ అనేది సలహా, సేవలకు సంబంధించిన కేంద్రం. నేల పరీక్షలు, పంట వ్యాధుల నిర్ధారణ, తెగుళ్ల నివారణ, ఉత్తమ సాగు పద్ధతులపై రైతులకు నిపుణుల సలహాలు అందించడమే దీని ముఖ్య విధి. అగ్రిక్లినిక్‌లతో పాటు అగ్రి బిజినెస్ సెంటర్లను ప్రోత్సహించే ఏసీఏబీసీ పథకం కింద నైపుణ్య శిక్షణ ఇవ్వడమే కాకుండా, బ్యాంకుల ద్వారా రుణాలూ అందిస్తారు. విత్తనాలు, ఎరువుల విక్రయం, యంత్రాల అద్దె వంటి ఉమ్మడి వ్యాపారాలను నిర్వహించడానికి ఉపయోగపడుతుంది. మరోవైపు, ఆధునిక సాగుకు ప్రభుత్వపరంగా ప్రోత్సాహకాలున్నా చాలా అగ్రిస్టార్టప్‌లు నిలదొక్కుకోలేక మొదటి 3-5 సంవత్సరాల్లోనే మూతపడుతున్నాయి. సంప్రదాయ పద్ధతులకు అలవాటు పడిన రైతులు కొత్త టెక్నాలజీలు, యాప్‌లు, సబ్‌స్క్రిప్షన్ నమూనాలను నమ్మి అందిపుచ్చుకోవడానికి ఎక్కువ సమయమే పడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో సరైన కోల్డ్-చైన్ వ్యవస్థలు లేకపోవడంతో కూరగాయలు, పండ్లు త్వరగా పాడై స్టార్టప్‌లకు తీవ్ర నష్టాలు వస్తున్నాయి. ప్రారంభ దశ దాటిన తర్వాత వ్యాపారాన్ని విస్తరించడానికి అవసరమైన భారీ పెట్టుబడులు అందరికీ దక్కడం లేదు. ప్రతి గ్రామానికి వెళ్లి రైతులకు టెక్నాలజీని వివరించడం, సేవలు అందించాల్సి రావడం స్టార్టప్‌లకు వ్యయభారమవుతోంది.

బలమైన వ్యవస్థతోనే...

స్టార్టప్‌లు నేరుగా ఒక్కో రైతును సమీకరించే బదులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్‌పీవోలు) ద్వారా సేవలు అందించేలా బలమైన ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం ఏర్పడాలి. ప్రభుత్వం సిద్ధం చేస్తున్న రైతు డిజిటల్ డేటా, భూముల రికార్డులను తగిన జాగ్రత్తలతో స్టార్టప్‌లు వాడుకునే సదుపాయం కల్పించే అవకాశాన్ని పరిశీలించాలి. సాధారణ ఐటీ కంపెనీల తరహాలో అగ్రి స్టార్టప్‌లను అంచనా వేయలేం. కాబట్టి బ్యాంకులు, వెంచర్ క్యాపిటలిస్టులు వ్యవసాయ పంటకాలం ఆధారంగా ప్రత్యేక వర్కింగ్ క్యాపిటల్ లోన్లు, రీపేమెంట్ విధానాలను రూపొందించాలి. అగ్రికల్చర్ వర్సిటీలు, కృషి విజ్ఞాన కేంద్రాలు కేవలం పరిశోధనలకే పరిమితం కాకుండా, స్టార్టప్‌ల టెక్నాలజీలను పరీక్షించడానికి వీలు కల్పించాలి. భారత వ్యవసాయ రంగాన్ని లాభదాయకంగా మార్చే సామర్థ్యం అగ్రిప్రెన్యూర్లకు ఉంది. అయితే, ఆర్థిక ప్రోత్సాహకాలే కాకుండా, సాంకేతిక మౌలిక వసతులు, సులభతర రుణాలు, క్షేత్రస్థాయి మార్కెట్ అనుసంధానంతో కూడిన బలమైన వ్యవస్థ రూపుదిద్దుకున్నప్పుడే అగ్రిప్రెన్యూర్లు సుస్థిర విజయాల్ని సాధించగలరు.

గుండెల్ని తడి చేసే దృశ్యకావ్యం..



ఏదైనా మంచి సినిమా చూస్తున్నప్పుడు అందులోని కథ, కథనం మనసుకు హత్తుకుంటే.. పాత్రధారుల ప్రతిభాత్మక నటన దానికి తోడైతే, కళ్లు చెమర్చడం సహజం. సాధారణంగా రెండున్నర గంటల చిత్రంలో ఇలాంటి భావోద్వేగ సన్నివేశాలు ఒకట్రెండు చోట్ల మాత్రమే కనిపిస్తాయి. కానీ, విజయ్ సేతుపతి, మాస్టర్ సాయి పృథ్వీరాజ్ ప్రధాన పాత్రల్లో నటించిన 'బత్తా' సినిమా చూస్తున్నంత సేపు కళ్లు చెమర్చుతూనే ఉంటాయి, గుండె బరువెక్కిపోతూనే ఉంటుంది. ఈ మధ్య కాలంలో ఇంతటి మానవీయ స్పృహ కలిగిన చిత్రం రావడం అరుదు. వినోదం పంచడంతో పాటు, మనిషి అంతరంగంలోకి ప్రయాణించి, మూలాలను తట్టిలేపే ఒక దృశ్య కావ్యం ఈ బత్తా.

భయానికి, మానవత్వానికి మధ్య..

1986 మద్రాస్ నేపథ్యంలో సాగే ఈ కథ ప్రేక్షకులను వింటేజ్ ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. ఊరంతటికీ భయంకరమైన రౌడీగా పేరొందిన భక్తవత్సలం అలియాస్ 'బత్తా' పాత్రలో విజయ్ సేతుపతి కనిపిస్తారు. రక్తం, హింస, ఆధిపత్యం, నిర్దయతో సాగిపోయే అతని జీవితంలోకి అనుకోని పరిస్థితుల్లో మూడో తరగతి చదివే భయస్తుడైన శబరి కారణంగా ఓ స్కూల్ బాత్‌రూమ్‌లో బందీ అవుతాడు. బయట బత్తా కోసం అందరూ ఆందోళన పడుతుంటే, లోపల శబరి భయంతో అతనికి రస్కులు మాత్రమే అందిస్తుంటాడు. ఆ ఇరుకైన గదిలో గడిపిన ఏకాంతం బత్తాలోని అహంకారాన్ని క్రమంగా కరిగిస్తుంది. బాహ్య ప్రపంచపు హోరుకు దూరంగా, ఆ చిన్న గదిలో గడిపిన అనుభవం బత్తా జీవితాన్ని మార్చి వేస్తుంది. తన గతాన్ని, ఇతరులతో వ్యవహరించిన తీరును, ముఖ్యంగా భార్య కన్నిమ పట్ల చూపిన కఠినత్వాన్ని ఆత్మపరిశీ లన చేసుకునేలా చేస్తుంది. ఒక హింసాత్మక ప్రవృత్తి గల వ్యక్తి తన అంతరాత్మను తానే ప్రశ్నించుకునే క్రమం హృద్యంగా ఉంటుంది. శబరి-బత్తాల అనూహ్య బంధం వారి జీవితాలను, బత్తా ఆలోచనా విధానాన్ని ఎలా మార్చిందనేదే ఈ చిత్ర కథాంశం.

ప్రాణం పోసిన పాత్రలు..

విజయ్ సేతుపతి తన నటనతో ప్రేక్షకులను కట్టిపడేశారు. హావభావాలతో పాటు, కళ్లలోని నిస్సహాయత, పశ్చాత్తాపంతో ఆయన ఈ పాత్రకు జీవం పోశారు. ఒకవైపు క్రూరమైన రౌడీగా భయపెడుతూనే, మరోవైపు ఒంటరితనం, ఆకలితో అల్లాడి పోయిన సగటు మనిషిగా, ఆ తర్వాత తన తప్పులను తెలుసుకొని పరివర్తన చెందే క్రమంలో నటన పరంగా ఇంకో మెట్టు ఎక్కారు. ముఖ్యంగా ఆ బాత్‌రూమ్ బందీ సమయంలో ఆయన పడే అంతర్మథనం తెరపై కనిపిస్తుంటే ప్రేక్షకులు ఆ పాత్రతో మమేకమైపోతారు. క్లైమాక్స్ ముందు వచ్చే భావోద్వేగ సన్ని వేశంలో ఆయన నటన గుండెల్ని తాకుతుంది. కళ్ళు ఆయాచితంగా చెమర్చుతాయి. విజయ్ సేతుపతి ఎదురుగా చిన్న పిల్లాడు మాస్టర్ సాయి పృథ్వీరాజ్ పరిణతితో కనబరిచిన అభినయం గుండెలను పిండేస్తుంది. భయం, అమాయకత్వం కలగలిపిన ఆ చిన్నారి హావభావాలు సినిమాకు ప్రాణం పోశా యి. బత్తా క్రూరత్వాన్ని చూసి వణికిపోతూనే, క్రమంగా అతని తో ఏర్పరచుకునే మానసిక అనుబంధాన్ని ఆ చిన్నారి ప్రదర్శించిన తీరు భలే అనిపిస్తుంది. అలాగే బత్తా భార్యగా కన్నిమ పాత్రలో నటించిన లిజోమోల్ జోస్ నటన సహజంగా, హత్తుకునేలా సాగుతుంది. విజయ్ సేతుపతితో ఆమె మధ్య వచ్చే సీన్స్ ప్రేక్షకుడిని ఎమోషనల్ లోతుల్లోకి తీసుకెళ్తాయి. మాటల కంటే మౌనమే ఎక్కువ భావాన్ని పలికించారు.

హింస వెనక క్షోభను పరివర్తనను చూపి..

దర్శకుడు బాలాజీ ధరణీ తరణ్ ఎంచుకున్న పాయింట్ సాహసోపేతమైనది. ఒక గ్యాంగ్‌స్టర్ కథను చెప్పడానికి ఒక స్కూలు బాత్‌రూమ్‌ను కేంద్రంగా చేసుకొని, అక్కడే అతని పరివర్తనను చూపించడం ఆయన ఊహాశక్తికి నిదర్శనం. సినిమా ఆసాంతం మనిషిలోని క్రూరత్వాన్ని, అమాయకత్వాన్ని బ్యాలెన్స్ చేస్తూనే, మనసును హత్తుకునే మానవీయ స్పర్శను కోల్పో కుండా చక్కగా నడిపించారు. సాయి అభ్యంకర్ అందించిన నేపథ్య సంగీతం సన్నివేశాల తీవ్రతను పెంచి, గుండె లోతుల్లోకి తాకేలా చేస్తుంది. 1980ల నాటి మద్రాస్ వాతావరణాన్ని ఆర్ట్ డైరెక్షన్, కెమెరా వర్క్ పాత జ్ఞాపకాల్లా, సహజంగా ప్రతిబింబించాయి. అయితే సినిమా ప్రారంభంలో కథనం కొంచెం నెమ్మ దిగా సాగుతుంది. అలాగే క్లైమాక్స్ వద్ద బత్తా ఆ బాత్ రూమ్‌లోకి వెళ్లడానికి దారితీసిన నేపథ్యం కొద్ది గా ఊహాజనితంగా అనిపించినప్పటికీ, ఆ తర్వాత తెరపై పండే భావోద్వేగ తీవ్రత ఆ చిన్న లోపాన్ని మర్చిపోయేలా చేస్తుంది.

మానవత్వపు అందమైన దృశ్యకావ్యం..

హింసను పెద్దగా హైలైట్ చేయకుండా, హింస వెనుక ఉండే మానసిక క్షోభను, పరివర్తనను చూపడంలో దర్శకుడు విజయం సాధించారు. 'బత్తా' మానవ సంబంధాల లోతులను, పశ్చాత్తాపాన్ని, చిన్నపిల్లల అమాయకత్వాన్ని, మారుతున్న కాలంలో మనిషి కోల్పోతున్న మానవత్వాన్ని అద్దం పట్టే ఒక అందమైన దృశ్యకావ్యం. పవర్‌ఫుల్ యాక్షన్ హింసాత్మక సిని మాల హోరులో, ఎలాంటి ఆర్భాటాలు లేకుండా, నిదానంగా మన గుండెల్లో గూడు కట్టుకునే సినిమా ఇది.

సంగారెడ్డి పట్టణ అభివృద్ధే లక్ష్యం మౌలిక సదుపాయాలకు పెద్దపీట

రూ.55 లక్షలతో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం



ప్రజా పిలుపు సంగారెడ్డి నవంబర్ 07 : సంగారెడ్డి పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ తెలిపారు. సంగారెడ్డి పట్టణంలోని 9వ వార్డు సప్తగిరి కాలనీలో రూ.45 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను, 35వ వార్డులో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ మురుగునీటి కాలువల నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రారంభించిన పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీలత, శ్రీశైలం, నర్సమ్మ, ప్రసాద్, సంగీత, మహేష్, సతీష్ రెడ్డి, వంశీ, శైలేష్ రెడ్డి, రవి నాయక్, కాంగ్రెస్ నాయకులు సురేష్, కిరణ్, రమేష్, స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానవన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత: మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



ప్రజా పిలుపు హైదర్‌నగర్ నవంబర్ 07 : డివిజన్ పరిధిలోని కాలనీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని హైదర్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తెలిపారు.హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని వెస్టర్న్ హిల్స్ సొసైటీ అడ్డగుట్ట కాలనీలో ఉన్న చిన్న ఉద్యానవనంలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఉద్యానవన, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉద్యానవన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని పలు కాలనీల ప్రజల నుంచి అందుతున్న వినతులు, తమ దృష్టికి వస్తున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని తెలిపారు. అత్యవసర సమస్యలు ఉన్న ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు మొదటి ప్రాధాన్యతనిస్తూ పనులు చేపడతామని చెప్పారు. ఏ చిన్న సమస్య తన దృష్టికి వచ్చినా తప్పకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, ఉద్యానవనాలు తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ ప్రజలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తామని పేర్కొన్నారు. సమస్యలు లేని ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని అన్నారు. ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ మెరుగైన ప్రజా జీవనానికి అవసరమైన వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.వాటర్ వర్క్స్ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహకారంతో హైదర్‌నగర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని నార్నె శ్రీనివాసరావు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన మేనేజర్ మానస, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, వెస్టర్న్ హిల్స్ సొసైటీ అడ్డగుట్ట కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వెలుగులు నింపాలి

జిల్లా వ్యాప్తంగా 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: ఆంజనేయులు గౌడ్



ప్రజా పిలుపు మెదక్ నవంబర్ 07 : దీపావళి పండుగను పురస్కరించుకుని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు మెదక్ జిల్లా వ్యాప్తంగా 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నివాసాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వెళ్లి వారితో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొనాలని సూచించారు. పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారమైన సందర్భంగా వారి ఇళ్లలో దీపాలు వెలిగించి, బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకుంటూ కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకోవాలని కోరారు. లబ్ధిదారులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ పండుగ సంబరాల్లో భాగస్వాములు కావాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాల్లో పండుగ ఆనందాన్ని నింపడంతో పాటు, ప్రభుత్వం కల్పించిన సొంతింటి సంతోషాన్ని వారితో కలిసి పంచుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.కావున జిల్లాలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా, మండల కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంజనేయులు గౌడ్ విజ్ఞప్తి చేశారు.

ఎన్నారై ఆనంద్ నగర్ కాలనీ నూతన అధ్యక్షుడిగా సాయి రెడ్డి ఎన్నిక

కాలనీ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి: శశిధర్ రెడ్డి



ప్రజా పిలుపు అమీన్‌పూర్ నవంబర్ 07 : బీరంగూడ డివిజన్ పరిధిలోని ఎన్నారై ఆనంద్ నగర్ కాలనీ నూతన అధ్యక్షుడిగా సాయి రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సాయి రెడ్డితో పాటు బసవ, రాజు వి., రమేష్, కామేష్, గోపి తదితరులు అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి నూతన అధ్యక్షుడు సాయి రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కాలనీ వాసులు, నూతన కమిటీ సభ్యులు సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. కాలనీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.

ఇందిరమ్మ ఇంట్లో ఘనంగా దీపావళి వేడుకలు

హుస్నాబాద్‌లో లబ్ధిదారుల ఇంట్లో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి సంబరాలు



ప్రజా పిలుపు హుస్నాబాద్ నవంబర్ 07 : దశాబ్ద కాలంగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాల కల ప్రజా పాలన ప్రభుత్వంలో సాకారమవుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని 12వ వార్డులో పొన్నం కోమల--సమ్మయ్య ముదిరాజ్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంట్లో శనివారం నిర్వహించిన 'మన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు.ఏళ్ల తరబడి సొంతింటి కోసం ఎదురుచూసిన తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఆనందం వ్యక్తం చేస్తూ లబ్ధిదారులు తమ ఇంట్లో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులకు నూతన వస్త్రాలు అందించి, స్వీట్లు తినిపించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారుల ఇంట్లో బాణసంచా కాల్చి వారితో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేద కుటుంబాల్లో కొత్త వెలుగులు నిండుతున్నాయని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొదటి దశలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 2,500కు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని వెల్లడించారు. ఈ దీపావళి పండుగను ఇందిరమ్మ ఇళ్లలో జరుపుకుంటున్న లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.500 గుడిసెల స్థానంలో పక్కా ఇళ్ల నిర్మాణానికి, మధ్యలో నిలిచిపోయిన మరో 500 ఇళ్లకు, రెండో దశలో అదనంగా 1,000 ఇళ్లకు మంజూరు ఇచ్చినట్లు మంత్రి వివరించారు. ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. రెండో దశలో మంజూరైన ఇళ్లకు సంబంధించి వారం, పది రోజుల్లో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించే ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. రూఫ్ లెవల్‌కు చేరుకున్న ఇళ్ల నిర్మాణాలను కూడా లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు.హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరూ తమ సొంతింట్లో కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పదేళ్ల నిరీక్షణ తర్వాత సొంతింటి కల నెరవేరి, ఈ ఏడాది దీపావళిని సొంతింట్లో జరుపుకోవడం లబ్ధిదారుల కుటుంబాలకు ఎంతో ప్రత్యేకమైన సందర్భమని అన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారు పొన్నం కోమల--సమ్మయ్య మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైందని తెలిపారు. సొంతింట్లో దీపావళి పండుగ జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

వితంతు పెన్షన్లు 15 రోజుల్లో మంజూరు చేయాలి.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

హుస్నాబాద్‌లో అధికారులతో సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



ప్రజా పిలుపు హుస్నాబాద్ నవంబర్ 07 : ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా రికార్డు చేసి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. భర్తను కోల్పోయిన మహిళలకు వితంతు పెన్షన్లు 15 రోజుల్లో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఏదో ఒక మండలంలో తాను స్వయంగా పాల్గొంటానని ప్రకటించారు.హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధి, ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, నియోజకవర్గంలోని ఏడు మండలాల ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ప్రజావాణికి వస్తున్న భూ సమస్యలు, విద్యుత్, విద్యుత్ స్తంభాలు, ఇందిరమ్మ ఇళ్లు, వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించిన ఫిర్యాదులపై మంత్రి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి కార్యాలయాలకు వచ్చినప్పుడు వారిపట్ల గౌరవంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి వినతిపత్రాన్ని రికార్డులో నమోదు చేసి, దాని పరిష్కారానికి తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. భర్తను కోల్పోయిన మహిళలకు పెన్షన్ల మంజూరులో జాప్యం జరగకుండా 15 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ప్రజా పాలన ప్రభుత్వం రెండేళ్ల కాలంలో హుస్నాబాద్ నియోజకవర్గానికి 5,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. గత పదేళ్లలో పేదల సొంతింటి కలను పట్టించుకోకపోవడం వల్లే ప్రస్తుతం ఇళ్లకు భారీ డిమాండ్ ఏర్పడిందన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు విడతలవారీగా ఇళ్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు.మొదటి విడతలో హుస్నాబాద్ పట్టణానికి 545 ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు కేవలం 94 ఇళ్లు మాత్రమే పూర్తికావడంపై మున్సిపల్ కమిషనర్‌పై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. మంజూరైన ఇళ్లలో కేవలం 17 శాతం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.మండలాల వారీగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షిస్తూ హుస్నాబాద్ రూరల్‌లో 240 ఇళ్లు మంజూరు కాగా 89 పూర్తయ్యాయని, నిర్మాణాలు ప్రారంభించని తొమ్మిది ఇళ్లను రద్దు చేసేందుకు ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. అక్కన్నపేటలో 204 ఇళ్లలో 39 శాతం నిర్మాణాలు పూర్తయ్యాయని, ప్రారంభం కాని 38 ఇళ్లపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. చిగురు మామిడిలో 343 ఇళ్లు మంజూరు కాగా 184 ఇళ్లు, అంటే 53 శాతం పూర్తయ్యాయని, ప్రారంభం కాని 25 ఇళ్లను రద్దు చేయాలని ఆదేశించారు. సైదాపూర్‌లో 480 ఇళ్లు మంజూరు కాగా 133 పూర్తయ్యాయని, నిర్మాణాలు ప్రారంభం కాని 89 ఇళ్ల రద్దుకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. భీమదేవరపల్లిలో 423 ఇళ్లకు గాను 255 పూర్తయ్యాయని, ప్రారంభం కాని తొమ్మిది ఇళ్లపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎల్కతుర్తిలో మంజూరైన ఇళ్లలో 38 శాతం పూర్తయ్యాయని, నిర్మాణాలు ప్రారంభించని 18 ఇళ్ల రద్దుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీడీవోలు గ్రామ సర్పంచులతో సమావేశాలు నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చూడాలని మంత్రి సూచించారు. బేస్‌మెంట్ స్థాయి వరకు నిర్మాణాలు చేపట్టి మధ్యలో నిలిపివేసిన లబ్ధిదారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 1,427 ఇందిరమ్మ ఇళ్లు పూర్తికాగా, మరో 1,346 ఇళ్లు రూఫ్ లెవల్‌లో ఉన్నాయని వెల్లడించారు.రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన ఇళ్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పది రోజుల్లో పూర్తి చేసి ప్రొసీడింగ్స్ అందించాలని అధికారులకు గడువు విధించారు. రెండో విడతలో హుస్నాబాద్ పట్టణానికి 96, హుస్నాబాద్ రూరల్‌కు 86, అక్కన్నపేటకు 167, కోహెడకు 192, చిగురుమామిడికి 173, సైదాపూర్‌కు 159, భీమదేవరపల్లికి 188, ఎల్కతుర్తికి 158 ఇళ్లు కేటాయించినట్లు తెలిపారు. గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలతో పాటు గతంలో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి మధ్యలో నిలిచిపోయిన అర్హులకు కూడా ఇళ్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.రెండో విడత ఇళ్ల ఎంపికలో నిజమైన అర్హులకు, అత్యంత పేద కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. మొదటి విడతలో ఇల్లు పొందిన కుటుంబానికి రెండో విడతలో మరో ఇల్లు మంజూరు కాదని, ప్రభుత్వ ఉద్యోగం ఉన్న కుటుంబాలకు, మూడు ఎకరాలకు పైగా భూమి ఉన్నవారికి ఈ పథకం వర్తించదని తెలిపారు. మొదటి విడతలో బూత్‌కు ఎనిమిది ఇళ్ల చొప్పున మంజూరు చేయగా, రెండో విడతలో 200 ఓట్లకు ఒక ఇల్లు కేటాయించినట్లు వివరించారు.రాజకీయాలకు అతీతంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని 173 గ్రామాల అభివృద్ధే తన లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. పార్టీలకు సంబంధం లేకుండా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలు

అందించే ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. రూఫ్ లెవల్‌కు చేరుకున్న ఇళ్ల నిర్మాణాలను కూడా లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు.హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరూ తమ సొంతింట్లో కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పదేళ్ల నిరీక్షణ తర్వాత సొంతింటి కల నెరవేరి, ఈ ఏడాది దీపావళిని సొంతింట్లో జరుపుకోవడం లబ్ధిదారుల కుటుంబాలకు ఎంతో ప్రత్యేకమైన సందర్భమని అన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారు పొన్నం కోమల--సమ్మయ్య మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైందని తెలిపారు. సొంతింట్లో దీపావళి పండుగ జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకూడదు

ఓటరు జాబితాలో పేరు లేనివారికి మరో అవకాశం.. నవంబర్ 21 వరకు దరఖాస్తుల స్వీకరణ

జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచన





ప్రజా పిలుపు సిద్ధిపేట, నవంబర్ 7 : ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ -- 2026 ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ -- 2026 ప్రక్రియ, గణన పత్రాల స్వీకరణ, ఓటరు జాబితాలో పేర్ల నమోదు తదితర అంశాలపై సమీక్షించారు. సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన మార్పు, మరణం తదితర కారణాలతో ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్లకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని తెలిపారు. అర్హత ఉండి కూడా ఓటరు జాబితాలో పేరు లేని వారు మరోసారి తమ గణన పత్రాలను సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.నవంబర్ 21వ తేదీ వరకు గణన పత్రాలను సమర్పించేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే ఫారం-6 ద్వారా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ గణన పత్రాలను సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.అదేవిధంగా గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ ఓటరు నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించారు.

ఓటర్ల వివరాలను పోలింగ్ కేంద్రాల వారీగా జాబితాల రూపంలో ప్రదర్శించాలని ఆదేశించారు. ఓటర్లు తమ పాత ఓటరు గుర్తింపు కార్డు సంఖ్య ఆధారంగా ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్, ఈసీఐనెట్ మొబైల్ యాప్ ద్వారా కూడా గణన పత్రాలను డౌన్‌లోడ్ చేసుకుని సమర్పించవచ్చని తెలిపారు.ఓటరు జాబితాలో అర్హులైన

వరద బాధిత కుటుంబాలకు అండగా ముప్పా విజయబాబు

హనుమాన్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద బాధితులకు పరామర్శ.. అల్పాహారం, భోజన సదుపాయాలు



ప్రజా పిలుపు సత్తుపల్లి నవంబర్ 07 : మురసు తుఫాన్ ప్రభావంతో ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో బేతుపల్లి చెరువులో వరద ఉద్ధృతి పెరిగింది. దీంతో సత్తుపల్లి పట్టణంలోని హనుమాన్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్దకు వరద నీరు చేరడంతో స్థానిక నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వరద నీటిలో చిక్కుకుని అనంతరం సురక్షితంగా బయటపడిన బాధిత కుటుంబాలను మాజీ తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) చైర్మన్ ముప్పా విజయబాబు పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాల వద్దకు వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించారు. వరదల కారణంగా ఎదుర్కొన్న ఇబ్బందులు, ప్రస్తుత పరిస్థితులు, వారికి అవసరమైన సహాయ సహకారాల గురించి అడిగి తెలుసుకున్నారు. కష్టకాలంలో ఎవరూ అధైర్యపడవద్దని, బాధిత కుటుంబాలకు తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు.వరద బాధితులకు తక్షణ ఉపశమనం కల్పించే ఉద్దేశంతో ఉదయం అల్పాహార ఏర్పాట్లు చేయించడంతో పాటు మధ్యాహ్న భోజన సదుపాయాన్ని కూడా కల్పించారు. బాధితులకు స్వయంగా అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయాన్ని అందించారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాల పక్కన నిలబడి వారికి ధైర్యం చెప్పడంతో పాటు మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.ప్రజలకు కష్టం వచ్చినప్పుడు వారి పక్కన నిలబడి, సాధ్యమైనంత సహాయం అందించడమే నిజమైన ప్రజాసేవ అని ముప్పా విజయబాబు పేర్కొన్నారు. బాధిత కుటుంబాలు త్వరగా సాధారణ పరిస్థితులకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ 1వ వార్డు కౌన్సిలర్ మట్టా ప్రసాద్, 6వ వార్డు కౌన్సిలర్ సుజల రాణి, బేతుపల్లి గ్రామ సర్పంచ్ దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు), కాంగ్రెస్ యువ నాయకుడు మనసా నాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, ముప్పా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా కాల్చేటప్పుడు కంటి భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

చిన్న నిర్లక్ష్యం కంటి చూపుకే ప్రమాదం..

దీపావళిని సురక్షితంగా జరుపుకోవాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి సూచనలు



ప్రజా పిలుపు సంగారెడ్డి, నవంబర్ 7 : దీపావళి పండుగను ప్రజలందరూ సంతోషంగా, సురక్షితంగా జరుపుకోవాలని సంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి ఆకాంక్షించారు. బాణసంచా కాల్చే సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా కంటి చూపుకు ప్రమాదం కలిగించే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.దీపావళి వెలుగుల పండుగ అని, ఆ వెలుగులు ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలే తప్ప ఎవరికీ కంటి సమస్యలు, ఇతర ప్రమాదాలు కలిగించకూడదని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా పిల్లల విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లలను ఒంటరిగా బాణసంచా కాల్చేందుకు అనుమతించకూడదని, పెద్దలు తప్పనిసరిగా వారి పక్కనే ఉండాలని తెలిపారు. సీమ టపాకాయలు, చిచ్చుబుడ్లు, తారాజువ్వలు వంటి ప్రమాదకరమైన బాణసంచాను పిల్లల చేతికి ఇవ్వకూడదని హెచ్చరించారు.బాణసంచా కాల్చేటప్పుడు వాటికి తగినంత దూరంలో నిలబడాలని, వెలిగించిన టపాకాయలపైకి వంగి చూడకూడదని సూచించారు. ఒకసారి వెలగని టపాకాయను మళ్లీ వెలిగించే ప్రయత్నం చేయకూడదని, దానిపై నీళ్లు పోసి జాగ్రత్తగా పక్కన పెట్టాలని తెలిపారు. బాణసంచా కాల్చేటప్పుడు చేతులకు రక్షణ తొడుగులు ధరించాలని, కాటన్ దుస్తులు మాత్రమే వేసుకోవాలని, నైలాన్, సింథటిక్ దుస్తులకు దూరంగా ఉండాలని సూచించారు.బాణసంచా కాల్చే సమయంలో కంట్లో నిప్పురవ్వలు, మసి లేదా ఇతర పదార్థాలు పడితే కంటిని చేతులతో రుద్దకూడదని హెచ్చరించారు. అలా చేయడం వల్ల గాయం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందన్నారు. కంట్లో ఏదైనా పడినప్పుడు చల్లటి, శుభ్రమైన నీటితో నెమ్మదిగా కడుక్కోవాలని, కంటికి కట్టు కట్టడం, సొంతంగా మందులు వేసుకోవడం చేయకూడదని తెలిపారు. వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి లేదా కంటి వైద్య నిపుణుడిని సంప్రదించాలని సూచించారు.బాణసంచాను ఇళ్లలో, గదుల్లో కాకుండా బహిరంగ ప్రదేశాల్లోనే కాల్చాలని, ప్రమాదవశాత్తు మంటలు చెలరేగితే వెంటనే ఆర్పేందుకు ముందస్తుగా నీళ్ల బకెట్లు, ఇసుక అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఉబ్బసం, గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు బాణసంచా పొగకు దూరంగా ఉండాలని, మూగజీవాలకు ఇబ్బంది కలగకుండా వాటికి దూరంగా బాణసంచా కాల్చాలని కోరారు.పర్యావరణానికి తక్కువ హాని కలిగించే పచ్చ టపాకాయలను మాత్రమే వినియోగించాలని, శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యాన్ని తగ్గించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని డాక్టర్ లలితా దేవి సూచించారు. జిల్లా ప్రజలందరూ తగిన జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండుగను సురక్షితంగా, ఆనందంగా జరుపుకోవాలని కోరారు.అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం కోసం 108 అంబులెన్స్ సేవలను సంప్రదించాలని ఆమె సూచించారు.

లా విద్యార్థులు సమాజంలో

న్యాయ చైతన్యం తీసుకురావాలి

రాజ్యాంగ హక్కులు, చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలి: హైకోర్టు న్యాయవాది డా. ఐలాపూర్ మాణిక్ యాదవ్





ప్రజా పిలుపు సంగారెడ్డి నవంబర్ 07 : సంగారెడ్డిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పురుషుల న్యాయ కళాశాలలో హైకోర్టు న్యాయవాది డా. ఐలాపూర్ మాణిక్ యాదవ్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ విద్యార్థులకు భారత రాజ్యాంగం, పౌరుల ప్రాథమిక హక్కులు, విధులు, ఉచిత న్యాయ సహాయం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందించే సేవలు, మహిళలు, బాలల రక్షణ చట్టాలు, అంతర్జాల నేరాలు, ప్రథమ సమాచార నివేదిక నమోదు విధానం, బెయిల్ ప్రక్రియ తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డా. ఐలాపూర్ మాణిక్ యాదవ్ మాట్లాడుతూ, న్యాయ విద్య అనేది కేవలం ఉద్యోగం లేదా వృత్తిని సంపాదించుకోవడానికి మాత్రమే పరిమితం కాకుండా సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశమని పేర్కొన్నారు.న్యాయ విద్యార్థులు తాము సంపాదించిన న్యాయ పరిజ్ఞానాన్ని పేదలు, బలహీన వర్గాలు, మహిళలు, అణగారిన వర్గాల ప్రజలకు చేరవేయాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలు, ఉచిత న్యాయ సహాయంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించినప్పుడే సమాజంలో నిజమైన న్యాయ చైతన్యం సాధ్యమవుతుందని అన్నారు.విద్యార్థులు భవిష్యత్తులో న్యాయవాదులుగా, న్యాయమూర్తులుగా ఉన్నత స్థాయికి ఎదగడమే కాకుండా సామాజిక బాధ్యత కలిగిన పౌరులుగా కూడా నిలవాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ పాఠశాలలు, వెనుకబడిన వర్గాల నివాస ప్రాంతాల్లో న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన “విద్యనభ్యసించండి, పోరాడండి, సంఘటితం కండి” అనే సందేశాన్ని గుర్తుచేస్తూ, విద్య ద్వారానే సమాజంలో సమానత్వం, చైతన్యం, సామాజిక మార్పు సాధ్యమవుతాయని వివరించారు. ప్రతి విద్యార్థి న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువల పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

కాలనీల్లో మౌలిక వసతుల కల్పనే ప్రధాన లక్ష్యం

సూర్యోదయ కాలనీ ఫేజ్-1లో సీసీ రోడ్లు, మురుగునీటి కాలువల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: శశిధర్ రెడ్డి



ప్రజా పిలుపు అమీన్‌పూర్ నవంబర్ 07 : బీరంగూడ డివిజన్ పరిధిలోని సూర్యోదయ కాలనీ ఫేజ్-1లో నెలకొన్న సీసీ రోడ్లు, మురుగునీటి కాలువల సమస్యలను కాలనీవాసులు అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలో రహదారులు, మురుగునీటి పారుదల వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. స్పందించిన శశిధర్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ సహకారంతో డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కాలనీవాసులు తమ సమస్యలను ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.గతంలో కాలనీవాసులు తమ దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను పరిష్కరించామని, ఇంకా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుద్ధ్యం, మురుగునీటి పారుదల సౌకర్యాలు కల్పిస్తూ బీరంగూడ డివిజన్‌ను అభివృద్ధిలో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తామని శశిధర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ ప్రతినిధులు రాజు ముదిరాజ్, శ్రీను, శ్రీనివాస్, కాలనీ గుడి చైర్మన్ స్వజన్య, విశ్వతేజ కాలనీ సంఘం అధ్యక్షుడు ఉపేందర్, రాగు, చంద్ర, రాజు, బస, రవి తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదు.

ప్రక్రియను వేగవంతం చేయాలి

అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి: బీఆర్ఎస్ నాయకుల పిలుపు



ప్రజా పిలుపు నిజాంపేట్ నవంబర్ 07 : శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంపై బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, ఇతర నాయకులతో నిజాంపేట్‌లోని కోలన్ రాఘవరెడ్డి గార్డెన్స్‌లో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మారబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై నాయకులతో చర్చించారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. గత పట్టభద్రుల ఓటరు జాబితా ఆధారంగా వివరాలు సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునేలా నాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పిలుపునిచ్చారు.నవంబర్ 6వ తేదీ ఓటరు నమోదు చివరి గడువు కావడంతో నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలని తెలిపారు.రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులందరూ సమష్టిగా పనిచేసి ఎన్నికల్లో మంచి మెజారిటీ సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఉద్యమకారుడు లక్ష్మణ్

గౌడ్ కుటుంబానికి అండగా ఉంటాం

కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్



ప్రజా పిలుపు బచ్చన్నపేట నవంబర్ 07 : మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్ గౌడ్ ఇటీవల ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది.ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ గురువారం కొన్నే గ్రామానికి వెళ్లి లక్ష్మణ్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా లక్ష్మణ్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. లక్ష్మణ్ గౌడ్ కుటుంబం ఒంటరి కాదని, పార్టీ నాయకత్వం, స్థానిక శాసనసభ్యుల తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. లక్ష్మణ్ గౌడ్ మరణం కుటుంబానికి తీరని లోటని, వారి కష్టసుఖాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా నిలుస్తారని ఎర్రోళ్ల శ్రీనివాస్ భరోసా కల్పించారు.

కొత్తగూడ ఎంపీడీవో కార్యాలయంలో అధికారికి, సర్పంచ్‌కు మధ్య తీవ్ర వాగ్వాదం!

‘నువ్వొక్కడివే సర్పంచ్‌వా?’ అంటూ టీఏ వ్యాఖ్యలు.. ‘నువ్వు అధికారివా.. బ్రోకర్‌వా?’ అంటూ సర్పంచ్ ఆగ్రహం





ప్రజా పిలుపు మహబూబాబాద్ నవంబర్ 07 : మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక బాధ్యతలు నిర్వహించాల్సిన అధికారులకు, ప్రజల తరఫున సమస్యలను ప్రస్తావించాల్సిన ప్రజాప్రతినిధులకు మధ్య జరిగిన వాగ్వాదం చర్చనీయాంశంగా మారింది. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన రైతు కుంటల నిర్మాణ పనుల బిల్లుల చెల్లింపులో జాప్యం ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారితీసింది.మండలంలోని పోగుళ్లపల్లి గ్రామంలో పూర్తిచేసిన రైతు కుంటల పనులకు సంబంధించి లక్ష రూపాయలకు పైగా బిల్లులు రావాల్సి ఉన్నట్లు సమాచారం. వర్షాభావ పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్న కూలీలు, రైతులకు బిల్లుల చెల్లింపు కీలకంగా మారడంతో సర్పంచ్ వీరన్న గ్రామస్తులతో కలిసి మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని విధుల్లో ఉన్న సాంకేతిక సహాయకుడిని (టెక్నికల్ అసిస్టెంట్) ప్రశ్నించారు.బిల్లుల కోసం ఎన్నిసార్లు కార్యాలయం చుట్టూ తిరగాలని, పనులు పూర్తయినా చెల్లింపులు ఎందుకు చేయడం లేదని సర్పంచ్ ప్రశ్నించడంతో వాగ్వాదం మొదలైంది. ఈ క్రమంలో సాంకేతిక సహాయకుడు స్పందిస్తూ.. “మండలంలో నువ్వొక్కడివే సర్పంచ్‌వా?” అంటూ వ్యాఖ్యానించినట్లు సమాచారం. దీంతో ఆగ్రహానికి గురైన సర్పంచ్ వీరన్న.. “ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటూ పనులు చేయని నువ్వు అధికారివా? లేక బ్రోకర్‌వా?” అంటూ తీవ్రంగా మండిపడినట్లు తెలిసింది.ఇరువురి మధ్య మాటామాటా పెరిగి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. వాగ్వాదం తోపులాటకు దారితీసినట్లు సమాచారం. ప్రజలకు సంబంధించిన అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపు విషయంలో అధికారుల నిర్లక్ష్యమా? లేక పరిపాలనా పరమైన జాప్యమా? అన్నది తేలాల్సి ఉంది. పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయో సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఉన్నతాధికారులు ఈ ఘటనపై స్పందించి, బిల్లుల చెల్లింపు సమస్యను పరిష్కరించడంతో పాటు కార్యాలయంలో చోటుచేసుకున్న వాగ్వాదంపై విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు.

130 మంది బాధిత కుటుంబాలకు రూ.31.59 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి గొప్ప వరం: శాసనసభ ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

ప్రజా పిలుపు శేరిలింగంపల్లి నవంబర్ 07 : శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని అత్యవసర వైద్య చికిత్స అవసరమైన 130 మంది బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.31,59,000 ఆర్థిక సహాయాన్ని శాసనసభ ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పంపిణీ చేశారు. ఒక్కొక్కరి వైద్య అవసరాలకు అనుగుణంగా మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్‌లతో కలిసి బాధిత కుటుంబాలకు అందజేశారు.ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.31.59 లక్షల ఆర్థిక సహాయాన్ని 130 మంది బాధిత కుటుంబాలకు అందించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరమని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని అన్నారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, శాసనసభ ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ ఆరెకపూడి గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్, కోనేరు ప్రసాద్, మరేళ్ల శ్రీనివాస్, పోతుల రాజేందర్, ఎం.డి. ఇబ్రహీం, యెల్లం నాయుడు, కావూరి అనిల్, మంజుల, లక్ష్మమ్మ, లక్ష్మీ అఫ్రఖ్, సల్లాపుద్దీన్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

సున్నం చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన బండి రమేష్

చెరువుల ఆక్రమణల తొలగింపు, పునరుద్ధరణకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు



ప్రజా పిలుపు కూకట్‌పల్లి నవంబర్ 07 : కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని సున్నం చెరువు అభివృద్ధి పనులను గాయత్రి నగర్ డివిజన్ అధ్యక్షుడు మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి బండి రమేష్ శనివారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. చెరువు అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తిచేయాలని సూచించారు.సున్నం చెరువులో కబ్జాదారులు పెద్ద ఎత్తున ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేపట్టిన నేపథ్యంలో వాటిని తొలగించి చెరువును పునరుద్ధరించే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఈ సందర్భంగా తెలిపారు. చెరువును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటోందన్నారు. అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా చెరువును ప్రజలకు అంకితం చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, సున్నం చెరువు అభివృద్ధి ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని తెలిపారు. చెరువు పరిసరాల్లో ప్రజలకు అవసరమైన నడక మార్గం, భద్రతా ఏర్పాట్లు, పచ్చదనం తదితర సౌకర్యాలను కల్పిస్తున్నామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా చెరువుల ఆక్రమణలను తొలగించి, వాటిని పూర్వ వైభవానికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందన్నారు. భవిష్యత్తులో హైదరాబాద్‌లోని చెరువులను ఆక్రమించే పరిస్థితి లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అదేవిధంగా గాయత్రి నగర్ నుంచి వంద అడుగుల రహదారికి అనుసంధాన రహదారి ఏర్పాటు చేయాలన్న స్థానికుల విజ్ఞప్తిపై స్పందించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా స్థానిక రహదారిని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చెరువుల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డి, డివిజన్ అధ్యక్షులు వాజిద్ పాషా, క్రాంతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల సత్యం, కనకయ్య, నరసింహ, రంగమోహన్, బర్కతలి, ప్రకాష్ ముదిరాజ్, నజీర్, లడ్డు, అద్వాని అనిల్, రమణ, రవి, పిడికిటి గోపాల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

“మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి” గోడపత్రిక ఆవిష్కరణ



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో దీపావళి వేడుకలు నిర్వహించేందుకు ప్రభుత్వం సంకల్పం: మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజా పిలుపు సిద్దిపేట, నవంబర్ 7 : హుస్నాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ “మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి” కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, నిరుపేదల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో సిద్దిపేట జిల్లా రాష్ట్రంలోనే ముందువరుసలో ఉందని పేర్కొన్నారు.ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకున్న ఇందిరమ్మ గృహ లబ్ధిదారులతో కలిసి దీపావళి పండుగను జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో “మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి” కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులకు అందించాల్సిన సదుపాయాలు, కార్యక్రమ నిర్వహణ, ఇతర ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.పేద కుటుంబాలకు సొంత ఇంటిని అందించడమే కాకుండా, వారు కొత్త ఇళ్లలో ఆనందంగా పండుగలు జరుపుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి భగవంత్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ చిత్తారి పద్మ తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు నియోజకవర్గంలో 1,36,902 మంది ఓటర్ల పేర్లు అనుమానిత జాబితాలో గైర్హాజరు, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లకు మరో అవకాశం. అర్హులైన వారు ధ్రువీకరణ పత్రంతో దరఖాస్తు చేసుకోవాలి



ప్రజా పిలుపు పటాన్‌చెరు, నవంబర్ 7 : కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శనివారం పటాన్‌చెరు నియోజకవర్గంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, సహాయ ఓటరు నమోదు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటర్ల జాబితా ప్రత్యేక పరిశీలనలో భాగంగా గుర్తించిన అనుమానిత ఓటర్ల వివరాలను అధికారులు వెల్లడించారు.నియోజకవర్గ పరిధిలోని అనుమానిత ఓటర్ల జాబితాలో మొత్తం 1,36,902 మంది ఉన్నట్లు తెలిపారు. వీరిలో 9,810 మంది మరణించిన వారు కాగా, 29,676 మంది గైర్హాజరైన వారు, 82,918 మంది శాశ్వతంగా వలస వెళ్లిన వారు ఉన్నారు. మరో 4,918 మందిని ఇతర కేటగిరీలో గుర్తించినట్లు వివరించారు.గైర్హాజరు, శాశ్వత వలస కారణాలతో అనుమానిత ఓటర్ల జాబితాలో పేర్లు నమోదైన వారిలో వాస్తవంగా అర్హులైన ఓటర్లు ఉంటే, వారు సంబంధిత ధ్రువీకరణ పత్రంతో పాటు ప్రకటన పత్రాన్ని నింపి దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. అర్హతను పరిశీలించిన అనంతరం తుది ఓటర్ల జాబితాలో వారి పేర్లు చేర్చేందుకు కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయాలు అవకాశం కల్పించినట్లు వెల్లడించారు.ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలని పటాన్‌చెరు ఓటరు నమోదు అధికారి పత్రికాముఖంగా విజ్ఞప్తి చేశారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా సహకరించాలని కోరారు. ఈ అంశంపై నియోజకవర్గంలోని సహాయ ఓటరు నమోదు అధికారులతోనూ సమీక్ష నిర్వహించారు.సమావేశంలో నియోజకవర్గ తహసీల్దార్లు, మున్సిపల్ ఉప కమిషనర్లు, మున్సిపల్ కమిషనర్లు, మండల అభివృద్ధి అధికారులు, నియోజకవర్గ ఎన్నికల విభాగం ఉప తహసీల్దార్లు సంతోష్‌కుమార్, మహమ్మద్ షఫీ, పటాన్‌చెరు ఉప తహసీల్దార్ లింగశేఖర్ పాల్గొన్నారు. రాజకీయ పార్టీల తరఫున బీఆర్ఎస్ నుంచి సుధాకర్‌రావు, కాంగ్రెస్ నుంచి శశిధర్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షుడు నజీర్, బీజేపీ నుంచి రాజేందర్‌రెడ్డి, బహుజన సమాజ్ పార్టీ నుంచి ప్రశాంత్ హాజరయ్యారు.

అమీన్‌పూర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

సాయి అంబికా కాలనీలో అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయ నిర్మాణ పనుల పరిశీలన

కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పిస్తాం: మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



ప్రజా పిలుపు అమీన్‌పూర్, నవంబర్ 7 : సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్‌పూర్ డివిజన్ సాయి అంబికా కాలనీలో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.అనంతరం కాలనీలో నిర్మాణంలో ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో కలియతిరిగి నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించడంతో పాటు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, నిర్వాహకులతో మాట్లాడి పనుల వివరాలు తెలుసుకున్నారు. ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. వర్షాకాలంతో పాటు సాధారణ రోజుల్లోనూ ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడకుండా రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. తాగునీరు, మురుగునీటి పారుదల, వీధి దీపాలు తదితర సమస్యలు ఉంటే వాటిని కూడా దశలవారీగా పరిష్కరిస్తామని, కాలనీవాసులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ నామినేటెడ్ సభ్యుడు తలారి రాములు, కొల్లూరి గోపాల్, కొల్లూరు యాదగిరి, కాలనీ కమిటీ ప్రతినిధులు, ఆలయ నిర్మాణ నిర్వాహకులు, స్థానిక నాయకులు, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

నాణ్యతలో రాజీ వద్దు 250 పడకల ఆసుపత్రి పనులు వేగవంతం చేయాలి

నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి



ప్రజా పిలుపు హుస్నాబాద్, నవంబర్ 7 : హుస్నాబాద్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న 250 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె ఆసుపత్రి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిని ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి ప్రధాన భవనంలోని మొదటి అంతస్తు స్లాబ్ పనులను రెండు రోజుల్లో పూర్తి చేయనున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో ఎక్కడా నాణ్యతా ప్రమాణాలు తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పనుల్లో జాప్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. నిర్ణీత కాలవ్యవధిలోగా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు.హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా ఈ ఆసుపత్రి ప్రధాన వైద్య కేంద్రంగా ఉపయోగపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతోనే 250 పడకల సామర్థ్యంతో ఆసుపత్రిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ రామ్మూర్తి, తహసీల్దార్ లక్ష్మారెడ్డి, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు ఉన్నారు.

బంజారా కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

సీఎంకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు వికారాబాద్ కాంగ్రెస్ నాయకులు ధన్యవాదాలు



వికారాబాద్ టౌన్ నవంబర్ 7వికారాబాద్: గిరిజనులు, బంజారాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రత్యేకంగా 'బంజారా ఆర్థిక సహకార కార్పొరేషన్'ను అందుబాటులోకి తీసుకురావడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్యా నాయక్ తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రెడ్యా నాయక్ మాట్లాడుతూ.. సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన బంజారా సామాజిక వర్గాల అభ్యున్నతికి ఈ కార్పొరేషన్ ఎంతో దోహదపడుతుందని అన్నారు. గిరిజన తండాల అభివృద్ధికి, బంజారా బిడ్డలు ఆర్థికంగా సొంత కాళ్లపై నిలబడేందుకు ఊతమిచ్చేలా కార్పొరేషన్‌ను ప్రకటించినందుకు గాను కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి స్పీకర్ ప్రసాద్ కుమార్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ బలహీన వర్గాలు, గిరిజనుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఈ నిర్ణయంతో బంజారా సమాజంలో కొత్త వెలుగులు నిండుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

రాయదుర్గం సదర్ మహోత్సవానికి ముఖ్య అతిథిగా బేరి రామచందర్ యాదవ్

ఘనంగా నిర్వహించే సదర్ వేడుకల్లో యాదవ బంధువులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి



ప్రజా పిలుపు రాయదుర్గం నవంబర్ 07 : రాయదుర్గం యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదర్ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్‌ను గోకుల్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆహ్వానించారు. గోకుల్ యూత్ నాయకులు దానబోయిన రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి నాగపురి అశోక్ యాదవ్, నాగపురి శ్యామ్ యాదవ్, దానబోయిన దినేష్ యాదవ్, ఆహ్వాన కమిటీ సభ్యులు కలిసి ఆయనకు ఆహ్వానం అందజేశారు.ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ, గత 60 సంవత్సరాలుగా రాయదుర్గం యాదవ సంఘం పెద్దలు, సంఘ నాయకులు సదర్ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. సదర్ పండుగ యాదవుల ఐక్యతకు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పాడి పశువులను పూజిస్తూ, వాటి ప్రాధాన్యతను చాటిచెప్పే గొప్ప పండుగ సదర్ అని అన్నారు.సదర్ పండుగ అంటే సంబరాల పండుగ, సరదాల పండుగ, ఐకమత్యానికి ప్రతీక అని అభివర్ణించారు. డోలు, సన్నాయి మేళాలు, కళాకారుల ప్రదర్శనలు, దున్నపోతుల విన్యాసాలతో ఈ వేడుక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని తెలిపారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను భావితరాలకు అందిస్తూ, యాదవుల సంస్కృతి వైభవాన్ని చాటిచెప్పే గొప్ప ఉత్సవమని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతిలో సదర్ పండుగకు విశిష్ట స్థానం ఉందన్నారు.ఈ మహోత్సవానికి ప్రజాప్రతినిధులు, యాదవ సంఘాల నాయకులు, యాదవ బంధువులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని బేరి రామచందర్ యాదవ్ కోరారు.ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్, శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే మారబోయిన భిక్షపతి యాదవ్, మాధవరం నర్సింగ్ యాదవ్, రవికుమార్ యాదవ్, రఘునాథ్ యాదవ్, జగదీశ్వర్ గౌడ్, మక్తాల కృష్ణ గౌడ్, గొర్ల వెంకటేష్ యాదవ్, గోదా నరేందర్ యాదవ్, కాశ్యం అశోక్ యాదవ్, చిట్టబోయిన లడ్డు యాదవ్, కృష్ణ యాదవ్, చిట్టబోయిన నందకిషోర్ యాదవ్, వాసేపల్లి గంగాధర్ రెడ్డి, కొమిరిశెట్టి సాయిబాబా యాదవ్, బొంతు శ్రీదేవి యాదవ్, రాగం నాగేందర్ యాదవ్, గొంటి శంకర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, వేమూరి రాములు గౌడ్, మన్నె గంగయ్య ముదిరాజ్, బీఎస్ఎన్ కిరణ్ యాదవ్, కోమలి నాయక్, సాయి ప్రసాద్, భూపతి, జహంగీర్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొననున్నారు.

ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయడం హర్షణీయం

గిరిజనుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వ నిర్ణయం దోహదం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం



ప్రజా పిలుపు నారాయణఖేడ్ నవంబర్ 07 : గిరిజనుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక గిరిజన కమిషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నారాయణఖేడ్ మండల పరిధిలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద గిరిజన సర్పంచుల వేదిక ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం గిరిజన నాయకులు, సర్పంచులు మాట్లాడుతూ ప్రత్యేక గిరిజన కమిషన్ ఏర్పాటు గిరిజనుల అభ్యున్నతికి, వారి హక్కుల పరిరక్షణకు ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. గిరిజనుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక వేదికగా ఈ కమిషన్ ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గిరిజన సర్పంచుల వేదిక నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షుడు నెహ్రూ నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ వారి అభివృద్ధి కోసం తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని అన్నారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కులకు భరోసా కల్పించడానికి ప్రత్యేక గిరిజన కమిషన్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గిరిజన సమాజం తరఫున ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా నారాయణఖేడ్ సర్పంచుల వేదిక అధ్యక్షుడు సర్దార్ మాట్లాడుతూ, ప్రభుత్వం గిరిజనుల పట్ల చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. గిరిజనుల సంక్షేమంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల కల్పనకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల సర్పంచుల వేదిక ప్రతినిధులు వినోద్, జైపాల్, బాబు, నారాయణ, చందర్, పుల్సింగ్, శ్రీనివాస్, హరిసింగ్, అజయ్‌తో పాటు పలువురు గిరిజన సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.

పటాన్‌చెరు అభివృద్ధిపై ఎమ్మెల్సీ అంజిరెడ్డి అసంతృప్తి

నాలుగు గంటల పాటు అధికారులతో కలిసి మార్నింగ్ వాక్.

దోషం చెరువు పరిరక్షణకు హైడ్రా కమిషనర్‌కు ఫోన్..

వారంలోగా సమస్యలు పరిష్కరించాలని ఆదేశం





ప్రజా పిలుపు పటాన్‌చెరు,నవంబర్ 7 : రాష్ట్రంలో కీలకమైన పారిశ్రామిక, రెవెన్యూ కేంద్రంగా ఉన్న పటాన్‌చెరు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం పటాన్‌చెరు పరిధిలో సంబంధిత అధికారులతో కలిసి సుమారు నాలుగు గంటల పాటు మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కాలనీల్లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి స్థిరపడిన లక్షలాది మందితో మినీ ఇండియాగా పేరుగాంచిన పటాన్‌చెరులో కనీస మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.దశాబ్దాలుగా ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులు ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించడం లేదని అంజిరెడ్డి విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పరస్పర విమర్శలకే పరిమితమవుతున్నారని, అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో జరగడం లేదని అన్నారు. చారిత్రక ప్రాధాన్యం కలిగిన పటాన్‌చెరు అన్ని రంగాల్లో ఆదర్శంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు.ప్రధాన రహదారులతో పాటు కాలనీల్లోని అంతర్గత రోడ్లపై చెత్తాచెదారం పేరుకుపోవడం, మురుగునీరు నిల్వ ఉండటం, తాగునీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నివాస ప్రాంతాల్లోకి మురుగునీరు చేరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సేవలు అందించాల్సిన కొత్త ఆసుపత్రిని కూడా ప్రారంభించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో కనీస వసతులు, మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నేతాజీ నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో సహాయక సిబ్బంది కొరతతో చిన్నారుల సంరక్షణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు తెలిపారు. కాలనీల్లో వీధి దీపాలు సరిగా వెలగక రాత్రివేళ మహిళలు, వృద్ధులు బయటకు రావడానికి భయపడుతున్నారని వివరించారు. ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురవుతున్నా సంబంధిత రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.బండ్లగూడ గోపాల్‌రెడ్డి కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, తాగునీటి సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు ఎమ్మెల్సీకి వివరించారు. అదే కాలనీకి చెందిన 75 ఏళ్ల వృద్ధుడు మొగులయ్యకు అర్హత ఉన్నప్పటికీ వృద్ధాప్య పింఛన్ మంజూరు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దోషం చెరువులోకి మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని, పందుల బెడదను నివారించాలని స్థానికులు కోరారు. 2022లో దోషం చెరువు అభివృద్ధి కోసం మురుగునీటి పైప్‌లైన్, నడక మార్గం నిర్మాణానికి రూ.1.15 కోట్లు మంజూరైనప్పటికీ పనులు పూర్తికాకుండా నిలిచిపోయాయని తెలిపారు.దోషం చెరువుకు సంబంధించిన సుమారు 16 ఎకరాల స్థలం ఆక్రమణలకు గురికాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు అంజిరెడ్డి తెలిపారు. శాంతినగర్‌లోనూ మౌలిక వసతుల కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అక్కడి శ్మశానవాటిక స్థలాన్ని ఆక్రమణల నుంచి కాపాడేందుకు సర్వే నిర్వహించి హద్దులు గుర్తించాలని తహసీల్దార్‌ను కోరినట్లు వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రకటనలకే పరిమితం కాకుండా అర్హులైన పేదలందరికీ ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా అందించాలని సూచించారు.అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకోవాలని అంజిరెడ్డి అన్నారు. మార్నింగ్ వాక్ సందర్భంగా స్థానికులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటినీ రాబోయే వారంలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పటాన్‌చెరు ప్రాంత అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్, సంబంధిత అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ధరణి పేరుతో గత ప్రభుత్వంలో భూ దోపిడీ భూభారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

ప్రతిపక్ష నేత ఇప్పటి నుంచే సీఎం ప్రమాణ స్వీకార రిహార్సల్స్ చేసుకుంటున్నారు.. ముందు సొంత నియోజకవర్గంలో గెలవాలి

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లలో దీపావళి వేడుకలు నిర్వహించాలి: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ప్రజా పిలుపు షాద్‌నగర్, నవంబర్ 7 : పేదల కష్టాలను గుర్తించి గతంలో ఇందిరమ్మ ప్రభుత్వాలు ఇళ్లు, ఇంటి స్థలాలు మంజూరు చేస్తే.. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల ఇళ్లు, స్థలాలను కొల్లగొట్టిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ధరణి పేరుతో భూ దోపిడీకి, కాళేశ్వరం పేరుతో అవినీతికి పాల్పడి రాష్ట్రంపై రూ.8.25 లక్షల కోట్ల అప్పుల భారం మోపారని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ, అసలు కలిపి ప్రతి నెలా సుమారు రూ.6,500 కోట్లు చెల్లించాల్సి వస్తోందని వివరించారు.రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండల కేంద్రంలో శనివారం ఎంపీడీవో కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. నూతన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తుంటే.. ప్రతిపక్ష నేత మాత్రం తానే తదుపరి ముఖ్యమంత్రిననే భ్రమలో ఇప్పటి నుంచే ప్రమాణ స్వీకారోత్సవ రిహార్సల్స్ చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గతంలో రెండు జిల్లాలను పంచుకొని దోపిడీకి పాల్పడిన నాయకులు ఇప్పుడు నాలుగేసి జిల్లాలు కావాలంటూ ఆ నేతపై ఒత్తిడి తెస్తున్నారని విమర్శించారు. వారి కలలు కల్లలుగానే మిగిలిపోతాయని వ్యాఖ్యానించారు. ముందుగా సొంత నియోజకవర్గంలో గెలిచి చూపించాలని, ఆ తర్వాత ముఖ్యమంత్రి పదవి గురించి ఆలోచించుకోవాలని హితవు పలికారు. ప్రజా ప్రభుత్వంపై ప్రతిపక్ష నేతలు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మంత్రి అన్నారు. ప్రజల సంక్షేమం విషయంలో ప్రభుత్వం ఎలాంటి భేషజాలకు పోదని, గత ప్రభుత్వం అమలు చేసిన షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలను కొనసాగించడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. గత 33 నెలల్లో పేదలు, ముఖ్యంగా మహిళల సంక్షేమం కోసం పలు పథకాలను ప్రవేశపెట్టామని, రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పారు. స్వయం సహాయక సంఘాల ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఇప్పటివరకు రూ.73 వేల కోట్లను సున్నా వడ్డీ రుణాల రూపంలో మహిళల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నెరవేరుస్తుందని భరోసా ఇచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే ఎనిమిది లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయగా, ఇప్పటివరకు 2,25,100 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని మంత్రి వెల్లడించారు. రానున్న రోజుల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిన ప్రతి ఇంట్లో దీపావళి పండుగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించాలనే ఉద్దేశంతో 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. పూర్తయిన ఇళ్ల వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు, కమిటీ సభ్యులు, లబ్ధిదారులు కలిసి దీపావళి వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.గత ప్రభుత్వం ధరణి పేరుతో భూ సమస్యలను సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే, తమ ప్రభుత్వం భూభారతి ద్వారా సమగ్ర భూ సంస్కరణలు తీసుకొస్తోందని పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలోని 10,456 గ్రామాల్లో ఏడాదిన్నరలో భూముల పునఃసర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రతి భూమికి పట్టా, పటంతో పాటు ఆధార్ తరహాలో ప్రత్యేక భూధార్ సంఖ్య కేటాయిస్తామని వెల్లడించారు. ఈ నెల 19న సిద్దిపేట వేదికగా మహిళలకు నాణ్యమైన చిలకపచ్చ రంగు బతుకమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నాసిరకం చీరలు పంపిణీ చేశారని, వాటిని పక్షులు, పందులను భయపెట్టేందుకు ఉపయోగించే పరిస్థితి వచ్చిందని విమర్శించారు.స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ విజ్ఞప్తి మేరకు నందిగామ ప్రాంతానికి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ భవనం, తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. సిద్ధాపూర్‌లో ప్రతిపాదించిన చెత్త నిల్వ కేంద్రాన్ని మరో ప్రాంతానికి తరలిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. వెంగిరాల గ్రామంలోని భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వేదికపైనుంచే రెవెన్యూ ఉన్నతాధికారులను ఆదేశించారు. వెల్జర్ల గ్రామంలోని భూ సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.పర్యటనలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళల భవనం, పాఠశాల ఆవరణలో మహిళలు, విద్యార్థినులు, విద్యార్థులతో మంత్రి ఫొటోలు దిగారు. పలువురు మహిళలకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. మంత్రి పర్యటనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

భూముల అమ్మకాలపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే ఆరోపణలను ఖండించిన బండి రమేష్

గత బీఆర్ఎస్ పాలన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం



ప్రజా పిలుపు కూకట్‌పల్లి నవంబర్ 07 : తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ భూములను అమ్ముకుంటోందంటూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన ఆరోపణలను టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ఖండించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ భూముల విక్రయాల అంశాలపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. శుక్రవారం ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలపై శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం హేమదుర్గ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన స్పందించారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేసే సమయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాధ్యతగా మాట్లాడాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బంగారు తెలంగాణ పేరుతో రాష్ట్రంపై సుమారు రూ.8.5 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని విమర్శించారు.చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల విషయంలో కృష్ణారావు, ఆయన అనుచరుల పాత్రపై సమాధానం చెప్పాలని బండి రమేష్ డిమాండ్ చేశారు. హౌసింగ్ బోర్డు అభివృద్ధి కోసం రూ.2 వేల కోట్లు ఖర్చు చేశామని కృష్ణారావు చెప్పడంపై ప్రశ్నలు సంధించారు. ఈ అంశంపై ఆధారాలతో బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించారు. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో కనీసం ఒక పాఠశాల, ఒక ఆసుపత్రి నిర్మించలేక గత ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. పాఠశాల నిర్మాణం కోసం తీసుకొచ్చిన ఉక్కును సైతం బీఆర్ఎస్ నాయకులు విక్రయించారని విమర్శించారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కృష్ణారావు కూకట్‌పల్లి అభివృద్ధికి చేసిన పనులేమిటో ప్రజలకు వివరించాలని, తన 12 ఏళ్ల పాలనలో పేదల కోసం ఎన్ని ఇళ్లు నిర్మించారో చెప్పాలని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఐటీ, పారిశ్రామిక, ఇతర ఉత్పాదక రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని బండి రమేష్ పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ప్రకృతి పరిస్థితులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆపాదిస్తూ బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు తాగునీరు, సాగునీటి సరఫరాపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.హౌసింగ్ బోర్డు పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం 11 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని, ఇప్పటికే 400 ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని బండి రమేష్ వెల్లడించారు. రెండో విడతలో మరో మూడు వేల ఇళ్ల నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. తాను, సంబంధిత అధికారులు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతిరోజూ వివిధ డివిజన్లలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని చెప్పారు. పేద ప్రజల సంక్షేమం, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని బండి రమేష్ స్పష్టం చేశారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశాలు

హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

పశుగ్రాసం సాగుకు చెరువుల శిఖం భూముల గుర్తింపు.. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు చర్యలు



ప్రజా పిలుపు హుస్నాబాద్, నవంబర్ 7 : హుస్నాబాద్ నియోజకవర్గంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. శనివారం హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలకు చెందిన వివిధ శాఖల అధికారులతో ఆర్డీఓ రామ్మూర్తితో కలిసి ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు, మౌలిక వసతుల కల్పనపై శాఖల వారీగా సమీక్షించారు.ఎల్‌నినో ప్రభావంతో వేసవిలో పశువులకు పశుగ్రాసం కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. నీటి లభ్యత ఉన్న చెరువులు, కుంటల శిఖం భూములను గుర్తించి, ఒక్కో చెరువు పరిధిలో ఐదు నుంచి పది ఎకరాల వరకు పశుగ్రాసం సాగు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. వీబీజీ రామ్ జీ పథకం ద్వారా గడ్డి పెంపకానికి అవసరమైన చర్యలు చేపట్టి, వేసవిలో పశువులకు పశుగ్రాసం కొరత లేకుండా చూడాలని స్పష్టం చేశారు.యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు ప్రస్తుతం 50 శాతం పూర్తయ్యాయని, నాలుగు అకడమిక్ బ్లాకుల నిర్మాణం పూర్తికాగా, కిచెన్, డైనింగ్, హాస్టల్ బ్లాకుల పనులు కొనసాగుతున్నాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. వెయిటింగ్ హాల్, క్రీడా మైదానాల నిర్మాణ పనులను కూడా వేగవంతం చేసి, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి అన్ని పనులు పూర్తి చేయాలని టీజీ ఈడబ్ల్యూఐడీసీ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఇంజినీరింగ్ కళాశాల అకడమిక్ బ్లాక్‌తో పాటు బాలుర, బాలికల హాస్టళ్ల నిర్మాణాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.హుస్నాబాద్ పట్టణంలో నిర్మిస్తున్న 250 పడకల ఆసుపత్రి పనులు మందకొడిగా సాగడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తి చేయాలని టీజీ ఎంఎస్ఐడీసీ అధికారులను ఆదేశించారు.ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న రహదారి నిర్మాణ పనులను సమీక్షిస్తూ, హుస్నాబాద్ నుంచి కొత్తపల్లి వరకు చేపడుతున్న నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాల మార్పు, చెట్ల తొలగింపు పనులను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ పనులు పూర్తయిన వెంటనే రహదారి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు.నియోజకవర్గంలోని పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, హెల్త్ సబ్ సెంటర్లు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరమ్మతులు, కాంపౌండ్ వాల్ నిర్మాణాలు, గ్రామపంచాయతీ భవనాలు, వివిధ రహదారుల పనులపై సమీక్షించారు. ఇప్పటికే ప్రారంభమైన పనులను త్వరగా పూర్తి చేయడంతో పాటు ఇంకా ప్రారంభం కాని పనులను వెంటనే మొదలుపెట్టాలని ఆదేశించారు. కాంట్రాక్టర్లు పనుల్లో జాప్యం చేయకుండా, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాల్లో జలసిరి కార్యక్రమం కింద వీబీజీ రామ్ జీ పథకంలో చేపడుతున్న ఫామ్ పాండ్లు, బోర్‌వెల్ రీచార్జ్, మ్యాజిక్ సోక్ పిట్లు, రూఫ్‌టాప్ వాటర్ హార్వెస్టింగ్ పనుల పురోగతిని సమీక్షించారు. ఆయా మండలాలకు కేటాయించిన లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని ఎంపీడీఓలను ఆదేశించారు.హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న జంక్షన్ అభివృద్ధి, ఎల్లమ్మ చెరువుకు వెళ్లే రహదారి నిర్మాణం, ఆర్చీలు, పట్టణ సుందరీకరణతో పాటు ఇతర అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.గౌరవెల్లి రిజర్వాయర్ కాలువల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భూసేకరణ పూర్తయిన భూములను వెంటనే స్వాధీనం చేసుకుని నీటిపారుదల శాఖ అధికారులకు అప్పగించాలని సూచించారు. కాలువల నిర్మాణ పనులు ప్రారంభమయ్యే వరకు రైతులు ఆయా భూముల్లో పంటలు సాగు చేయకుండా అవసరమైన ప్రాంతాల్లో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని నీటిపారుదల శాఖ అధికారులకు తెలిపారు.హుస్నాబాద్ అర్బన్ ఫారెస్ట్ అభివృద్ధి పనులను కూడా కలెక్టర్ సమీక్షించారు. అటవీ ప్రాంత అభివృద్ధికి చేపడుతున్న పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తి చేయాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.


ఏడు రోజుల పాటు వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలు విజయవంతం

ప్రజా పిలుపు,హైదరాబాద్ : సమాజ సేవే లక్ష్యంగా వాసవి క్లబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నవంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించిన వాసవి సేవా వారోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. “చేయూత సేవా హస్తం సమాజ హితం” నినాదంతో ఏడు రోజుల పాటు ఏడు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్డీకాపూల్‌లో నిరుపేదలకు అల్పాహార పంపిణీ, బురుగుల రామకృష్ణ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు నోట్‌బుక్స్ పంపిణీ, వాసవి హాస్పిటల్ వద్ద 200 మందికి అల్పాహారం, ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. అలాగే చంద్రాయణగుట్ట కరుణ్య శ్రీ ఆశ్రమంలోని అనాథ పిల్లలకు నిత్యావసర సరుకులు, నోట్‌బుక్స్, మోతీనగర్ అనాథాశ్రమంలో నిత్యావసర సరుకులు, చాక్లెట్లు పంపిణీ చేశారు. అంబర్‌పేట శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయానికి వాటర్ ట్యాంక్ విరాళంగా అందించారు. ఈ సేవా కార్యక్రమాల ద్వారా అన్నదానం, విద్యాదానం, వైద్య సేవలు, అనాథ పిల్లలకు చేయూత అందిస్తూ వాసవి క్లబ్ తన సేవా స్ఫూర్తిని చాటుకుంది. కార్యక్రమాల విజయానికి సహకరించిన దాతలు, ముఖ్య అతిథులు, మాజీ అధ్యక్షులు కు ,సభ్యులు కు ,క్లబ్ సభ్యులకు అధ్యక్షులు అల్లాడి హరీశ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.



వాసవి క్లబ్ హైదరాబాద్ -2026-27
అధ్యక్షులు: అల్లుడి హరీష్ కుమార్
ప్రధాన కార్యదర్శి: కూన వెంకటేష్ రాజ్
కోశాధికారి: కొండూరు సృజన్ కుమార్
జై వాసవి.. జై జై వాసవి!!

ఈ సహజసిద్ధమైన డ్రింక్స్‌లో దేన్నయినా సరే రోజూ తాగండి మీ లివర్ క్లీన్ అవుతుంది..!



ప్రస్తుత తరుణంలో మనం పాటిస్తున్న అనేక ఆహారపు అలవాట్లు, జీవన విధానం, ఇతర కారణాల వల్ల చాలా మంది అధికంగా బరువు పెరుగుతున్నారు. అలాగే డయాబెటిస్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. కొందరు పలు ఇతర రోగాలతో కూడా సతమతం అవుతున్నారు. అయితే చాలా వరకు వ్యాధులు సరైన జీవనశైలిని పాటించకపోవడం వల్లనే వస్తాయి. ఇక లివర్ ఆరోగ్యం విషయానికి వస్తే మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి వల్ల లివర్ ఆరోగ్యం కూడా అప్పుడప్పుడు మందగిస్తుంది. దీన్ని పట్టించుకోకపోతే తీవ్రమైన లివర్ సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే మనం ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా పలు రకాల సహజసిద్ధమైన డ్రింక్స్‌ను ఇంట్లోనే తయారు చేసుకుని తరచూ తాగడం వల్ల లివర్ పనితీరు మెరుగు పడుతుంది. లివర్‌లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ క్లీన్ అవుతుంది.

నిమ్మరసం, అల్లం..

లివర్‌ను క్లీన్ చేసేందుకు గాను ఉపయోగపడే సహజసిద్ధమైన డ్రింక్స్ ఏమిటో, వాటిని ఎలా తయారు చేసుకోవాలో, వాటి వల్ల కలిగే లాభాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. లివర్ క్లీన్ అయ్యేందుకు గాను నిమ్మరసం, అల్లం రసం ఎంతగానో దోహదం చేస్తాయి. ఈ డ్రింక్‌ను తయారు చేసేందుకు గాను ముందుగా ఒక కప్పు గోరు వెచ్చని నీళ్లను తీసుకోవాలి. అందులో సగం నిమ్మకాయ ముక్కను పూర్తిగా పిండాలి. అందులోనే కొద్దిగా అల్లం రసం కూడా వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని రోజూ ఉదయం పరగడుపునే సేవించాలి. తరువాత 30 నిమిషాలు వేచి ఉండి బ్రేక్ ఫాస్ట్ చేయాలి. ఇలా రోజూ ఈ డ్రింక్‌ను ఎప్పటికప్పుడు తయారు చేసి తాగడం వల్ల లివర్ లోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ క్లీన్ అవుతుంది. నిమ్మరసం, అల్లం రసంలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు లివర్‌ను క్లీన్ చేసి ఆరోగ్యంగా ఉంచుతాయి.

పసుపు, బీట్ రూట్ జ్యూస్..

లివర్‌ను క్లీన్ చేసేందుకు పసుపు, బీట్ రూట్ జ్యూస్ ఎంతగానో దోహదం చేస్తుంది. ఒక చిన్న బీట్ రూట్‌ను తీసుకుని ముక్కలుగా కట్ చేయాలి. అనంతరం ఆ ముక్కలను మిక్సీలో వేయాలి. అందులోనే కొద్దిగా పసుపు వేసి కలపాలి. తరువాత జ్యూస్‌లా పట్టాలి. అవసరం అయితే కొద్దిగా నీళ్లను కలుపుకోవచ్చు. ఇలా తయారు చేసిన మిశ్రమంలోంచి ఒక కప్పు మోతాదు జ్యూస్‌ను తీసుకుని ఉదయం పరగడుపునే సేవించాలి. ఇలా ఈ మిశ్రమాన్ని రోజూ తాగుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. లివర్ క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటుంది. ఫ్యాటీ లివర్ ఉన్నవారు ఈ మిశ్రమాన్ని రోజూ తాగుతుంటే లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఫ్యాటీ లివర్ నుంచి త్వరగా బయట పడవచ్చు.

డాండెలియోన్ వేరు..

డాండెలియోన్ అనే మొక్కకు చెందిన వేర్లు కూడా లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ మొక్కకు చెందిన ఎండబెట్టిన వేర్లు మనకు మార్కెట్ లో లభిస్తాయి. వీటిని తెచ్చి శుభ్రంగా కడిగి ఎండబెట్టాలి. తరువాత వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసి నిల్వ చేసుకోవాలి. ఒక పాత్రలో కొద్దిగా నీటిని తీసుకుని అందులో ముందుగా సిద్ధం చేసుకున్న డాండెలియోన్ మొక్క వేరు ముక్కను వేసి సన్నని మంటపై 10 నిమిషాల పాటు మరిగించాలి. తరువాత ఆ నీటిని వడకట్టి తాగేయాలి. ఈ మొక్క వేరు వల్ల లివర్ పనితీరు మెరుగు పడుతుంది. పిత్తాశయంలో పైత్య రసం సరిగ్గా ఉత్పత్తి అవుతుంది. ఇది శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలో ఎంతగానో ఉపయోగపడుతుంది.

పద్మశాలి సంఘం భవనం జోలికొస్తే ఉపేక్షించేది లేదు

పద్మశాలి కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్





ప్రజా పిలుపు: నవంబర్ 07::సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం పద్మశాలి సంఘం కార్యాలయంలో సంఘం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇటీవల కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు పద్మశాలి సంఘం ప్రధాన గేటును ధ్వంసం చేసిన ఘటనపై ఈ సమావేశంలో సభ్యులు తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం ముఖ్య నాయకులు మాట్లాడుతూ,సమాజంలో ఎంతో గౌరవప్రదంగా సాగుతున్న పద్మశాలి సంఘం భవన జోలికి ఎవరు వచ్చినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. సంఘ ఆస్తులకు నష్టం కలిగించాలని చూస్తే చట్టపరంగా కఠినంగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే పద్మశాలీలందరూ విభేదాలు పక్కనబెట్టి ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు.సమాజ శ్రేయస్సును కాపాడుకుంటూ, మన హక్కుల కోసం అందరం కలిసికట్టుగా ముందడుగు వేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది తలకొక్కుల రాజు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు దేవదాస్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు రాజేశం, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, గాడిపల్లి శ్రీనివాస్, నాయకులు, నాగరాజు నేత, గాడిపల్లి అనూప్, ప్రేమ్ కుమార్,గుండు లక్ష్మణ్,రాచకొండ శ్రీనివాస్,పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో దీపావళి జరుపుకోవాలి -కొట్టాల యాదగిరి



ప్రజా పిలుపు: నవంబర్ 07 : గజ్వేల్:సిద్దిపేట జిల్లా గజ్వేల్:దీపావళి పండుగను నియోజకవర్గ ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో, సురక్షితంగా జరుపుకోవాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి కొట్టాల యాదగిరి పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు, హిందూ బంధువులకు దీపావళి పండుగ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా కొట్టాల యాదగిరి మాట్లాడుతూ, దీపావళి అంటేనే చీకట్లను పారద్రోలి వెలుగులు నింపే పండుగ అని పేర్కొన్నారు. లక్ష్మీదేవి పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుని, ప్రతి ఒక్కరూ సకల ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వెలుగుల పండుగ గజ్వేల్ నియోజకవర్గంలోని ప్రతి ఇంటా ఆనందాన్ని, ప్రశాంతతను నింపాలని కోరారు. పండుగ వేళ బాణాసంచా కాల్చే సమయంలో ప్రజలు, ముఖ్యంగా చిన్న పిల్లల విషయంలో తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి ప్రమాదాలకు తావులేకుండా సురక్షితమైన వాతావరణంలో, కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా పండుగను జరుపుకోవాలని ప్రజలను కోరారు, ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తెలంగాణ రక్షణ సేన పార్టీ ఉంటుందని అన్నారు.

టీజీ 24 టీవీ విలేకరి కాసబోయిన రవి ముదిరాజ్ మృతి

జర్నలిస్టు వర్గాల్లో విషాదం.. ముదిరాజ్ జర్నలిస్టు మిత్రులు, సహచరుల సంతాపం



ప్రజా పిలుపు: నవంబర్ 07: హుస్నాబాద్:సిద్దిపేట జిల్లా:హుస్నాబాద్‌కు చెందిన టీజీ 24 టీవీ విలేకరి కాసబోయిన రవి ముదిరాజ్ మృతి జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఆయన అకాల మరణ వార్త తెలిసి ముదిరాజ్ జర్నలిస్టు మిత్రులు, సహచర విలేకరులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. జర్నలిజం రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రవి ముదిరాజ్ మరణం పట్ల పలువురు జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. వీరవి ముదిరాజ్ మృతి జర్నలిస్టు కుటుంబానికి తీరని లోటని, ఆయనతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ మిత్రులు భావోద్వేగానికి గురయ్యారు. ఆయన మరణం పట్ల ముదిరాజ్ జర్నలిస్టు మిత్రులు, వివిధ మీడియా సంస్థలకు చెందిన సహచర విలేకరులు ప్రగాఢ సంతాపం తెలిపారు. వీఈ విషాద సమయంలో రవి ముదిరాజ్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దివంగత కాసబోయిన రవి ముదిరాజ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

ఔత్సాహిక నటీమణులకు ఈ నటి జర్నీ పర్ఫెక్ట్ కేస్ స్టడీ



బికినీ వేయమని లేదా హద్దుమీరి ఎక్స్ పోజ్ చేయాలని దర్శకనిర్మాతలు ఒత్తిళ్లు తెస్తే వెంటనే దానికి ఒప్పుకోవాలా? కొందరు కథానాయికలకు ఈ విషయంలో అభ్యంతరాలున్నాయి. బోలిల్డ్ ఫోటోషూట్లు లేదా మితిమీరిన గ్లామర్ ఎలివేషన్ కి అందరూ అంగీకరించలేరు. బాలీవుడ్ లో 12 ఏళ్ల విజయవంతమైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న ప్రముఖ నటి కృతి సనన్ ఇటీవల జాతీయ మీడియా వేదికగా తన వ్యక్తిగత ఎదుగుదల- ఆత్మవిశ్వాసంపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తను కెరీర్ ఎప్పుడో ప్రారంభించినా కానీ, ఇటీవల వచ్చిన -కాక్‌టైల్ 2-లో తప్ప బికినీలో నటించలేదని కృతి తెలిపారు. ఈ చిత్రంలోని బికినీ సీన్ గురించి ప్రస్తావిస్తూ.. గ్లామర్ రంగంలో ఒక నటిగా తన ఆలోచనా విధానం కాలక్రమేణా ఎలా మారిందో స్పష్టంగా చెప్పుకొచ్చారు. కృతి సనన్ తన వ్యాఖ్యలలో ప్రధానంగా మానసిక పరిణతికి ప్రాధాన్యత ఇచ్చారు. ఎనిమిదేళ్ల క్రితం తన కెరీర్ ప్రారంభ దశలో ఇటువంటి సన్నివేశంలో నటించాల్సి వస్తే తాను ఎంతమాత్రం సౌకర్యవంగా ఫీలయ్యేదాన్ని కానని ఓపెన్‌గా అంగీకరించారు. వయస్సు పెరగడం.. పరిశ్రమలో సంపాదించిన అనుభవం.. స్వీయ వ్యక్తిత్వంపై ఏర్పడిన నమ్మకమే ఈ రోజు తనను ఈ స్థాయి సెల్ఫ్ అగ్రీ దిశగా నడిపించాయని వివరించారు. శరీర ఆకృతి గురించి మాట్లాడుతూ కృతి ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇచ్చారు. కేవలం శారీరక దారుఢ్యం కలిగి ఉండటం కంటే.. ఒక వ్యక్తి తన శరీరంలో పూర్తి సహజంగా, ఆత్మ విశ్వాసంతో ఉండటమే అత్యంత కీలకమైన అంశమని నొక్కి చెప్పారు. బాహ్య సౌందర్యం కంటే అంతర్గత ఆత్మవిశ్వాసమే నిజమైన సౌకర్యాన్ని.. ధైర్యాన్ని అందిస్తుందని కృతి సనోన్ అభిప్రాయ పడ్డారు. అంతేకాకుండా.. నటన - కెరీర్ విషయం లో తనకు తానే అతిపెద్ద విమర్శకురాలినని కృతి పేర్కొన్నారు. ప్రతీ సినిమా పూర్తయిన తర్వాత తన ప్రదర్శనను నిశితంగా విశ్లేషించుకుంటూ.. లోపాలను సరిదిద్దుకుంటూ మరింత మెరుగ్గా రాణించేందుకు నిరంతరం ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ గ్రోత్ మైండ్‌సెట్ వల్లనే తాను నటిగా.. వ్యక్తిగా నిలకడైన పురోగతి సాధించగలి గానని వెల్లడించారు. కృతి సనన్ చేసిన ఈ వ్యాఖ్యలు సినీ పరిశ్రమలో నటీమణులు ఎదుర్కొనే బాడీ ఇమేజ్ ఒత్తిడులు, వ్యక్తిగత ఎంపికల స్వేచ్ఛ.. వయస్సుతో పాటు వచ్చే ఆత్మవిశ్వాసంపై సాను కూల వాతావరణాన్ని సృష్టించాయి. పరిశ్రమలోని ప్రమా ణాల కోసం కాకుండా..తమ మానసిక సౌకర్యా నికి ప్రాధాన్యత ఇస్తూ నిర్ణయాలు తీసు కోవడం ఎంత అవసరమో ఔత్సాహిక నటీ మణులకు అర్థమయ్యేలా కృతి చెప్పారు. కృతి తదుపరి మడాక్ ఫిలింస్ లో హారర్ చిత్రంలో నటిస్తోంది. భేధియా 2 లోను నటిస్తోంది.



ఫెస్టివ్ వైబ్.. ఎలిగెంట్ లుక్ లో మృణాల్ సోయగాలు..



ఫెస్టివల్స్ మొదలయ్యాయి అంటే చాలు సెలబ్రిటీలు అందంగా, సాంప్రదాయంగా ముస్తాబవుతూ అభిమానులకు కన్నుల విందుగా కనిపిస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే దంతేరాస్ సందర్భంగా తెలుగు ప్రేక్షకులను సీతామహాలక్ష్మి పాత్రతో కట్టిపడేసిన మృణాల్ ఠాకూర్ తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో ప్రత్యేక వైరల్ గా మారుతున్నాయి. చీరకట్టులో కనిపించి తన ఎలిగెంట్ లుక్‌తో అభిమానులను మెస్మరైజ్ చేసింది. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ సీమ గుజ్రాల్ కలెక్షన్స్ నుండి ఎంపిక చేసిన ఐవరీ కలర్ డిజైనర్ సారీ కట్టుకొని , తన లుక్ తో అభిమానులను ఆకట్టుకుంది. ఈ జార్జెట్ చీర పై క్లిష్టమైన పైప్లీ ఎంబ్రాయిడరీ డిజైన్ తో రూపొందించారు. మొత్తం అద్దాల పనితనం , పూసల అమరిక చాలా ఆకర్షణీయంగా కనిపిస్తోంది. దీనికి మ్యాచింగ్ గా స్ట్రాపీ స్టైల్ లో నెక్ లైన్ కలిగిన హెవీ మిర్రర్ వర్క్ బ్లౌజ్ జత చేసింది. ఈ ఔట్ ఫిట్ లో మృణాల్ తన లుక్ ను మరింత రాయల్ గా మార్చడానికి మెడలో మ్యాచింగ్ హెవీ చౌకర్ నెక్లెస్ ధరించి పెద్ద చెవిపోగులతో తన అందాన్ని రెట్టింపు చేసుకుంది. మొత్తానికైతే దంతేరాస్ స్పెషల్ సందర్భంగా తన లేటెస్ట్ అవుట్ ఫిట్ తో ఎలిగెంట్గా కనిపించి అభిమానుల హృదయాలను దోచుకుంది .అంతేకాదు మిర్రర్ వర్క్ తో డిజైన్ చేసిన శారీలో దీపావళి మొత్తం మీలోనే కనిపిస్తోంది అంటూ నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు. 2012లో ముజ్ సే కుచ్ కెహెతి.. ఏ ఖామోషియాన్ అనే హిందీ సీరియల్ ద్వారా నటన రంగంలోకి అడుగుపెట్టిన ఈమె.. 2014లో విట్టిదండు అనే మరాఠీ చిత్రం ద్వారా నటిగా వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత హిందీ, తెలుగు చిత్రాలలో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. తెలుగు సినిమా విషయానికొస్తే 2022లో హను రాఘవపూడి దర్శకత్వంలో మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నేరుగా తెలుగులో చేసిన చిత్రం సీతారామం. ఈ చిత్రం ద్వారా వెండితెరకు సీతామహాలక్ష్మి పాత్రతో పరిచయమై అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ సినిమాతో ఏకంగా భారీ బ్లాక్ బాస్టర్ విజయం అందుకోవడంతో వరుసగా అవకాశాలు తలుపు తట్టాయి. ఆ తర్వాత హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ వంటి చిత్రాలలో నటించినా.. ఈమె సరైన సక్సెస్ అందుకోలేదు. ఆ తర్వాత డెకాయిట్ చిత్రంలో నటించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. రీసెంట్ గా పూజ మేరీ జాన్ అనే ఓటిటీ చిత్రంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక ప్రస్తుతం రాకాసినిమాలో నటిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కానీ దీనిపై అఫీషియల్ అనౌన్స్మెంట్ ఇంకా వెలువడలేదు. ఏది ఏమైనా మృణాల్ ఠాకూర్ ఇప్పుడు భాషతో సంబంధం లేకుండా వరుస భాషా చిత్రాలలో నటిస్తూ తన స్టార్ స్టేటస్ ను మరింత పెంచుకునే ప్రయత్నం చేస్తుంది ఈ ముద్దుగుమ్మ.

సపోర్ట్ ఓకే.. కానీ ఆ ఒక్క విషయంలో జాగ్రత్త తీసుకుంటేనే..



ఇండస్ట్రీలోకి వచ్చే కొత్త హీరో.. తన మొదటి సినిమా విషయంలో తీసుకునే నిర్ణయాలే ఫ్యూచర్ ను డిసైడ్ చేయడంలో మెయిన్ రోల్ పోషిస్తాయనే చెప్పాలి. ఎంతమంది సెలబ్రిటీలు సపోర్ట్ గా నిలిచినా, ఎంత భారీగా ప్రమోట్ చేసినా.. చివరకు ప్రేక్షకులను మెప్పించేది కంటెంట్ మాత్రమే. అందుకే కొత్త హీరోలు డెబ్యూ విషయంలో అన్నింటికంటే ముఖ్యంగా ఒక విషయంలో జాగ్రత్త పడాలని ఇప్పుడు నెటిజన్లు మాట్లాడుకుంటున్నారు. అదే స్క్రిప్ట్ సెలెక్షన్. సరైన స్టోరీని ఎంచుకుంటే మిగతా ఎలిమెంట్స్ కూడా కలిసొస్తాయి. ఇప్పుడు టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారిన అనీష్ రెడ్డి తొలి సినిమా ఇట్లు అర్జున మూవీ విషయంలో కూడా ఇదే డిబేట్ కనిపిస్తోంది. ప్రముఖ వ్యాపారవేత్త,ూవీ= గ్రూప్ అధినేత మహేష్ రెడ్డి చిన్న కుమారుడైన అనీష్ రెడ్డి.. ఇట్లు అర్జునతో హీరోగా పరిచయమవుతున్నారు. ఆ సినిమాకు నాగార్జున సమర్పకుడిగా వ్యవహరిస్తుండగా, దర్శకుడు వెంకీ కుడుముల నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇక యంగ్ టైగర్ ఎన్టీఆర్ ట్రైలర్ రిలీజ్ చేయడంతో సినిమాపై మరింత హైప్ పెరిగింది. ఇంతమంది సెలబ్రిటీలు ఒక కొత్త హీరో తొలి సినిమాకు సపోర్ట్ చేయడం స్పెషలే. కానీ ఆ సపోర్ట్ ఓకే అయినా.. అనీష్ జర్నీ ఈజీ అని అనుకోలేం. ఎందుకంటే ఇండస్ట్రీలో పరిచయాలు తొలి అవకాశాన్ని తీసుకురావచ్చు. కానీ తర్వాతి ఛాన్సులు రావాలంటే మాత్రం మొదటి సినిమాతోనే తన స్టామినా నిరూపించుకోవాలి. అందుకు కథ ఎంపికలోనే అత్యంత జాగ్రత్త అవసరం. కొత్త హీరోగా ప్రేక్షకులకు పరిచయమయ్యే సమయంలో తనకు సరిపోయే రోల్ ఎంచుకోవాలి. మరీ ప్రయోగం చేసినా, ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే అంశాలు లేకపోయినా ఇబ్బందే. అదే సమయంలో అందరూ చేసే మూస కథలతో వస్తే గుర్తింపు రావడం కూడా కష్టమే. ఇట్లు అర్జునలో అనీష్ మూగ యువకుడిగా నటిస్తున్నారు. మాటలు రాని యువకుడి పాత్రను తొలి సినిమాకే ఎంచుకోవడం ఒక సాహసమే. ఇలాంటి రోల్ లో ఎక్స్ప్రెషన్స్, ఎమోషన్స్, యాక్టింగ్ ఎక్కువగా మాట్లాడాలి. ఆ విషయంలో అనీష్ ఎంతవరకు మెప్పిస్తారన్నది చూడాలి. ట్రైలర్ లో లవ్, కామెడీ, యాక్షన్, సస్పెన్స్ ఎలిమెంట్స్ చూపించారు. ఓ మిస్టరీ పెన్డ్రైవ్, వెయ్యి కోట్ల డీల్ చుట్టూ స్టోరీ నడుస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇక్కడ మరో జాగ్రత్త కూడా అవసరం. తొలి సినిమా కాబట్టి హీరోను ఎలివేట్ చేయాలనే ఉద్దేశంతో కథలో అనవసరమైన హంగులు పెంచకూడదు. భారీ బడ్జెట్, సపోర్ట్, ప్రమోషన్స్.. ఇవన్నీ అంచనాలను పెంచుతాయి. కానీ ఆ అంచనాలకు తగ్గట్టుగా కంటెంట్ లేకపోతే మొదటికే మోసం వస్తుంది. ముఖ్యంగా కొత్త హీరో విషయంలో ప్రేక్షకులు పెట్టుకునే ఫస్ట్ ఇంప్రెషన్ చాలా ముఖ్యం. అందుకే అనీష్ కు ఇప్పుడు మంచి ఛాన్స్ అని చెప్పాలి. ఇండస్ట్రీలో పెద్దల సపోర్ట్ ఉంది. మంచి టీమ్ తోడుగా ఉంది. ఇవన్నీ ఆయనకు కలిసొచ్చే అంశాలే. కానీ వాటిని మించి స్క్రిప్ట్ సెలెక్షన్ లో తీసుకున్న జాగ్రత్తే మెయిన్. తొలి సినిమాతో ప్రేక్షకులకు దగ్గరైతే తర్వాత మంచి స్టోరీలు, మరిన్ని ఛాన్సులు వెతుక్కుంటూ వస్తాయి. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

43ఏళ్లలో కూడా తరగని అందం.. నెట్ సారీలో త్రిష అందాలు!



అందానికి అందం.. అద్భుతమైన అభినయంతో 43 ఏళ్ల వయసులో కూడా తరగతి అందంతో ఆడియన్స్ ను ఆకట్టుకుంటున్న అతి కొద్ది మంది హీరోయిన్స్ లో త్రిష కృష్ణ కూడా ఒకరు. తమిళ్, తెలుగు చిత్రాలలో నటిస్తూ ఆడియన్స్ ను బాగా ఆకట్టుకున్న ఈమె.. ఇండస్ట్రీకి వచ్చి రెండు దశాబ్దాలకు పైగానే అవుతున్నా వరుసగా అవకాశాలు అందుకుంటూ అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది. స్టార్ హీరోల చిత్రాలలో హీరోయిన్గా అవకాశాలు అందుకుంటూ మరింత పాపులారిటీ సంపాదించుకున్న ఈమె ఇటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్గా ఉంటూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా పంచుకున్న ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. అసలు విషయంలోకి వెళ్తే.. తాజాగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బాబాయ్ వైయస్ జార్జి రెడ్డి కుమారుడు అనిల్ రెడ్డి కుమార్తె శ్రేయ వివాహం ఉజ్వల్ తో జరిగింది. గురువారం సాయంత్రం చెన్నైలోనే ఒక హోటల్లో క్రైస్తవ మత సంప్రదాయం ప్రకారం జరిగిన ఈ వివాహ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు కూడా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇందులో తమిళనాడు సీఎం విజయ్ తో పాటు త్రిష ,కేటీఆర్, జగన్ వంటి వారు సందడి చేశారు. ఈవెంట్లో త్రిష తన అవుట్ ఫిట్ తో అందరి దృష్టిని ఆకట్టుకుంది. పైగా ఈ వేడుకకు ఆమె స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. ఈ ఫోటోలను తాజాగా తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేయడంతో ఈమె అందం చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు. లేత గులాబీ రంగు నెట్ చీర కట్టుకుంది త్రిష. దీనిపై ముత్యాలు , సీక్వెన్స్, గ్లాస్ బీడ్స్ అలాగే క్రిస్టల్స్ తో దీనిని చాలా గ్రాండ్ గా చేతితో ఎంబ్రాయిడరీ వర్క్ పూర్తి చేశారు. బ్లౌజ్ విషయానికి వస్తే.. చీరకు మ్యాచ్ అయ్యేలా ఫుల్ స్లీవ్స్ ఎంబ్రాయిడరీ బ్లౌజును ధరించింది. బ్లౌజ్ చేతుల చివరన ఇచ్చిన ఫెదర్ డీటెయిల్ ఈ లుక్కును ప్రత్యేక ఆకర్షణగా నిలిపింది. పైగా ఈ క్లాసీ సారి సెట్ ను హెవీ అండ్ క్లాసిక్ సిల్వర్ చౌకర్ నెక్లెస్ తో ఫుల్ ఫిల్ చేసింది. పైగా మ్యాచింగ్ ఇయర్ రింగ్స్ ఈమె అందాన్ని రెట్టింపు చేశాయి. మొత్తానికి అయితే తన లేటెస్ట్ చీరకట్టుతో అభి మానులను మెస్మరైజ్ చేసింది త్రిష.. పైగా ఈ ఫోటో లకు క్యాప్షన్ గా తక్కువ మాట్లాడడమే మం చిది అన్నట్టుగా ఇచ్చిన క్యాప్షన్ కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మా రింది. ఇక ఈమె అందానికి అభి మానులు ఫిదా అవుతూ కవిత్వాలు వల్లిస్తున్నారు.

'రామాయణం' మండోదరిగా కాజల్.. పాత్ర పై ఎమోషనల్ పోస్ట్ వైరల్!

టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. నితీష్ తివారీ దర్శకత్వంలో వచ్చిన భారీ మూవీ 'రామాయణం' బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్ కొట్టడంతో పాటు, ఇందులో రావణాసురుడి భార్య మండోదరిగా కాజల్ లుక్ ప్రేక్షకులను కట్టిపడేస్తోంది. తాజాగా తన షూటింగ్ గెటప్ ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ కాజల్ పెట్టిన ఎమోషనల్ పోస్ట్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఆ విశేషాలు ఏంటో చూద్దాం.. 'రామాయణం'పై కాజల్ ఎమోషనల్ పోస్ట్: తన పాత్రకు సంబంధించిన వర్కింగ్ స్టిల్స్ షేర్ చేస్తూ కాజల్ తన ఆనందాన్ని పంచుకుంది. "'రామాయణం' లాంటి ఒక గొప్ప సినిమాలో ఏ రూపంలోనైనా భాగం కావడం నాకు ఎంతో గర్వకారణం. నా పాత్ర చిన్నదే కావచ్చు, కానీ మన సంస్కృతి, చరిత్రలో భాగమైన ఇలాంటి కథలో నటించడం, ఇంత మంచి టీమ్‌తో పనిచేయడం నా మనసును ఆనందంతో నింపింది" అంటూ ఆమె రాసుకొచ్చింది. ఇక ఆ ఫోటోల్లో రాణి మండోదరి గెటప్‌లో కాజల్ రాజసం చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ూశ్రీంశీ 17 ఏళ్లయినా తగ్గని 'మగధీర' అందం: 'లక్ష్మీ కల్యాణం'తో ఎంట్రీ ఇచ్చి, 'మగధీర'లో యువరాణి మిత్రవిందగా స్టార్ హీరోయిన్ అయిపోయింది కాజల్. ఆ సినిమా వచ్చి దాదాపు 17 ఏళ్లు అవుతున్నా, ఇప్పటికీ కాజల్ అందం ఏమాత్రం తగ్గలేదంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇక పెళ్లి తర్వాత సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చినప్పటికీ, సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ తన గ్లామర్, స్క్రీన్ ప్రెజెన్స్ ఏమాత్రం తగ్గలేదని 'రామాయణం'తో మరోసారి ప్రూవ్ చేసుకుంది. ూశ్రీంశీ =ఘన - వేలాది మంది, వందల కోట్లు... అద్భుతం అవిష్కారం చిన్న పాత్రయినా స్పెషల్ మార్క్: కమర్షియల్ హంగులకు దూరంగా, కథలో ఎంతో కీలకమైన మండోదరి పాత్రలో కాజల్ చాలా సహజంగా ఒదిగిపోయింది. సినిమా రిలీజ్ అయినప్పటి నుంచి ఆమె అందం, నటన గురించే సోషల్ మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతోంది. ఇక రాణి గెటప్‌లో కాజల్ ఫోటోలు చూసి 'వావ్ కాజల్' అంటూ అభిమానులు పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. సినిమాల సంఖ్య తగ్గించినా, ఇలాంటి గుర్తుండిపోయే పాత్రలతో కాజల్ అగర్వాల్ ప్రేక్షకులను అలరిస్తూనే ఉంది. 'రామాయణం' సక్సెస్‌తో మళ్లీ ఫుల్ ఫామ్‌లోకి వచ్చిన మన చందమామ, ముందుముందు ఇంకెన్ని



PRINTED, PUBLISHED &" and OWNER By:KASHAMOLLAVIJAYKUMAR," And Published At 5-234, RAMANDIR ROAD, PATANCHERU, SANGAREDDY, TELANGANA-502319 And PRINTED at M/S LASRITHASAI PUBLICATION DOOR NO.: 2-369-1, REVENUE WARD NO: 02, EEDGAROAD, NEAR RTC BUS STAND, PENUKONDA(TOWN & POST), PENUKONDAMANDAL, ANANTHAPUR, ANDHRAPRADESH-515110., "Email ID," Kashamollavijaykumar@gmailcom " Editor & Pro KASHAMOLLA VIJAYKUMARR.N.I. NO: TGTEL/26/A5230 MOBILE NUMBER: 9912159120